



2వ పేజీలో..

## ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**


# నల్లగొండ వార్త




నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 15, మే 2025 | 16 పేజీలు


# విద్యా వ్యవస్థ బలోపేతంపై.. ఫోకస్

- పకడ్బందీగా విద్యాహక్కు చట్టం అమలు
- అతిక్రమిస్తే అంతే సంగతులు
- కొనసాగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ
- పాఠశాలల పునఃప్రారంభం నాటికి పుస్తకాల పంపిణీ




2 లో..

## అందరికీ ఆమోదయోగ్యమైన ఫీజులు

నర్సరీ మొదలుకొని పదవ తరగతి వరకు తరగతికి ఒక రేటు చొప్పున వేలు ,లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వము ఫీజుల నియంత్రణపై దృష్టి సారించింది. ప్రభుత్వము రూపొందించిన నియమ నిబంధనలను ఉల్లంఘించే ప్రైవేటు పాఠశాలల పై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఫీజుల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించే పనిలో ప్రభుత్వము నిమగ్నమైంది. తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకుల నుండి వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వము ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వసూలు చేస్తున్న ఫీజుల విషయంలో నిఘా ఉంచి నియంత్రించేందుకు నిర్ణయించింది. విద్యారంగంలో సంస్కరణల నిమిత్తం నియమించిన మంత్రివర్గ ఉప సంఘం సచివాలయంలో ఈ నెల 12న




ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల మోత మోగుతుంది. సంవత్సరానికి వేలు, లక్షల్లో ఫీజులు చెల్లించాలంటే విద్యార్థుల తల్లిదండ్రులకు మోయలేని భారం అవుతుంది. పుస్తకాలు మొదలుకొని యూనిఫాం, టై, బెల్టు, నోటు పుస్తకాలు, బస్సు ఫీజు తదితర ఫీజులను చెల్లించాలంటే ఒక్కొక్క విద్యార్థికి సంవత్సరానికి పెద్ద మొత్తంలో ఖర్చు వస్తుంది. తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ పాఠశాలలపై అసంతృప్తితో ప్రైవేటు పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్న నేపద్యంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రుల విద్యార్థుల వీక్నెస్ను గుర్తించి పెద్ద మొత్తంలో ఫీజులు దండుకుంటున్నాయి. ఇక హాస్టల్లో ఉండాలనుకున్న విద్యార్థులకు మరింత ఖర్చు పెరుగుతుంది. హాస్టల్లో ఉంటే సేఫ్టీ ఉంటుందని ఆశించిన తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాల హాస్టల్స్ లో చేర్పిస్తున్నారు.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




2వ పేజీలో..

# కుడి చేత్తో ఇచ్చారు.. ఎడమ చేతితో.. లాగేశారు

**వెనక్కు వెళ్లిన రూ.కోట్లాది ఆస్పత్రుల అభివృద్ధి నిధులు**

- ఇచ్చిందే సగం.. తీసుకున్నది మొత్తం
- నిధుల మళ్లింపుతో కుంటు పడిన అభివృద్ధి
- కనీస అవసరాలు మృగ్యం
- ఇబ్బందుల్లో రోగులు, సిబ్బంది
- వెనక్కు మళ్లిన నిధులు ఇప్పట్లో వచ్చేనా..
- ఆ శాఖా అధికారులకే అంతు చిక్కని వైనం

ప్రభాత వార్త - భువనగిరి

జాతీయ ఆరోగ్య మిషన్ కింద గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌళిక

# ముద్దుగుమ్మల కోసం పోచంపల్లి.. ముస్తాబు



2వ పేజీలో..

- నేడు పోచంపల్లికి ప్రపంచ సుందరీమణులు
- ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్న ఇక్కత్ పట్టు చీరలు
- పోచంపల్లి పట్టుకు మరింత ఖ్యాతి
- కలెక్టర్ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు

**భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త:**
పోచంపల్లి అనగానే మగువలు మెచ్చే పట్టుచీరలకు నిలయం. సిల్క్ సిటీ ఆఫ్ పోచంపల్లిగా ప్రసిద్ధి. దేశంలోనే మొట్టమొదటిసారిగా భూదానం జరగడంతో భూదాన్ గంగోత్రి గాను ప్రపంచ ప్రసిద్ధి ఈ అంశాలే పోచంపల్లిని ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చి ఐక్యరాజ్యసమితి అను బంధంగా పనిచేస్తున్న ప్రపంచ పర్యాటక సంస్థ (యు ఎన్ డబ్ల్యు టి ఓ)

# భూ సమస్యలు భూ భారతి (ఆర్ఓఆర్ ) చట్టం ద్వారా పరిష్కారం

**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

**ఆత్మకూరు (ఎం), మే 14 ప్రభాతవార్త :**

భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు అన్నారు.బుధవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూర్ మండలంలోని కొరిటికల్ , ధర్మాపురం గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొని సమస్యలను సావధానంగా విన్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి ద్వారా కానీ భూ సమస్యలకు ప్రభుత్వం కొత్తగా భూభారతి (ఆర్ ఓ ఆర్ చట్టం) అమలులో భాగంగా రెవిన్యూ అధికారులే మీ గ్రామానికి వచ్చి భూ సమస్యలు

2వ పేజీలో..



## విద్యావ్యవస్థ బలోపేతంపై ఫోకస్

**(మొదటి పేజీ తరువాయి..)**

విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పలు విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. సుదీర్ఘ చర్చల అనంతరం ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు నిర్ణయించారు. అంతేకాకుండా ఫీజులు వసూలు చేసే విషయంలో నియమ నిబంధనలు అతిక్రమించే ప్రైవేటు పాఠశాలలపై కఠినంగా వ్యవహరించాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫీజులు అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తీసుకోవాలి తప్ప నిబంధనలు ఉల్లంఘిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తెలంగాణ విద్యా వ్యవస్థను రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రభుత్వము ముందుకు సాగుతుంది. విద్యా వ్యవస్థ కు రేఖలను మార్చే దిశగా చర్యలు చేపట్టింది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలని దృఢ సంకల్పంతో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుంది. అందులో భాగంగానే మంత్రివర్గ ఉప సంఘం పలు నిర్ణయాలు తీసుకొని పకడ్బందీగా అమలు చేయాలని తీర్మానించింది. ఈ సమావేశంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు తగిన సూచనలు, పాటించాల్సిన నియమ నిబంధనలు తెలియపరిచారు. అందుకు అనుగుణంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నడుచుకోకపోతే ఇబ్బందులు పడక తప్పదు. ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు పూర్తిస్థాయి నమ్మకం కలిగే విధంగా అధికారులు, ఉపాధ్యాయులు పనిచేయాల్సి ఉంటుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాం, మధ్యాహ్న భోజన పథకం అమలు, ఆంగ్ల మాధ్యమంలో బోధన, పాఠశాలల్లో కావలసిన సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో తల్లిదండ్రులకు సర్కారు బడులపై నమ్మకం సంతృప్తి కలిగేలా చూడాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులపై ఉందని మంత్రివర్గ ఉప సంఘం పేర్కొంది. దీంతో అధికారుల్లో ప్రభుత్వ సూచనలు ఆదేశాలు అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో విడతలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క విడతలో ఐదు రోజులపాటు ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. నూతన బోధనా పద్ధతులను అమలు చేసేందుకు గాను సులభమైన పద్ధతిలో విద్యాబోధన చేసేందుకు శిక్షణ కార్యక్రమాలు దోహదపడుతున్నాయి. ఖాళీగా ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారి పోస్టులను కూడా భర్తీ చేసేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ విద్యా రంగం గాడి తప్పకుండా ఉండేందుకు వచ్చే విద్యా సంవత్సరంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. విద్యార్థులను, తల్లిదండ్రులను పక్కదోవ పట్టించే విధంగా ప్రచారాలు నిర్వహించే విద్యాసంస్థలపై కన్నేసి ఉంచుతున్నారు. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. మధ్యాహ్న భోజనాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయనున్నారు. రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలలో కామన్ డి టెన్షన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వము కృషి చేస్తుంది. ఒకే విధమైన పరీక్ష ఫీజులు కూడా అమల్లోకి తేనున్నారు. అంతేకాకుండా వచ్చే విద్యా సంవత్సరం రాష్ట్రంలో వేయి ప్రభుత్వ పే స్కూల్స్ ప్రారంభించేందుకు మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది . అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ పాఠశాలలను ప్రారంభించేందుకు చేస్తున్న ప్రభుత్వం విద్యాసంస్థల బలోపేతంపై ఎంత ఫోకస్ పెట్టిందో అర్థమవుతుంది. వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు పున ప్రారంభం కాగానే నోటు, పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందజేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాం కూడా ఇవ్వనున్నారు. ప్రతి మారుమూల గ్రామంలో సర్కారు బడి నడిపేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. డిజిటల్ బోధన విధానాన్ని అమలు చేస్తుంది. కంప్యూటర్ ల్యాబ్స్ కూడా ప్రారంభించారు. ఇది ఇలా ఉండగా ఇంజనీరింగ్ కొత్త ఫీజుల ఖరారు కూడా వాయిదా పడింది.

202526 విద్యా సంవత్సరం నుంచి మూడు సంవత్సరాల కాలానికి ఇంజనీరింగ్ కాలేజీల వార్షిక ఫీజుల పెంపుపై తుది నిర్ణయం తీసుకునేందుకు తెలంగాణ ఫీజులు ప్రవేశాల నియంత్రణ కమిటీ ఈనెల 13న హైదరాబాదులో సమావేశం అయింది. ఆడిట్ నివేదికలు పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకోనున్నారు. ఆడిట్ నివేదికల్లో లోపాలు చోటు చేసుకున్నాయని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో క్షుణ్ణంగా పరిశీలించిన మీదట ఫీజులు పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆడిటర్లపై సి ఎం ఓ నిగా పెట్టింది. ఎప్పటికప్పుడు ఆరా తీస్తుంది.

ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ ఫీజుల పెంపు విషయంలో నిర్ణయం తీసుకోకుండా వాయిదా వేశారు. ఇంజనీరింగ్ ఫీజులు కూడా భారీగా పెంచేందుకు కళాశాలల యాజమాన్యాలు నిర్ణయించిన నేపథ్యంలో ఆడిట్ నివేదికల్లో లోపాలు ఉండటంతో తాత్కాలికంగా ఫీజుల పెంపు వాయిదా పడింది. ఏదిఏమైనప్పటికీ వచ్చే విద్యా సంవత్సరం లో మాత్రం ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టానుసారంగా నియమ నిబంధనలను ఉల్లంఘించి ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వము సిద్ధమయింది.



## ముద్దుగుమ్మల కోసం పోచంపల్లి ముస్తాబు

నిర్వహించిన బెస్ట్ టూరిజం విలేజ్ పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచి విశ్వఖ్యాతి పొందిన పోచంపల్లికి నేడు ప్రపంచ సుందరి మనుల రాకతో మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంది, పోచంపల్లిలో ఆఫ్రికా ఖండానికి చెందిన అందగత్తెలు 25 మంది పాల్గొనున్నారు, ప్రత్యేక వాహనంలో హైదరాబాద్ నుండి నాలుగు గంటలకు బయలుదేరి సాయంత్రం 6 గంటలకు పోచంపల్లికి చేరుకోనున్నారు స్థానిక మహిళలచే ప్రత్యేక తిలకం దిద్దిన తర్వాత కళాకారుల కోలాట నృత్యంతో స్వాగతం పలుకుతూ టూరిజం హాల్లోకి తీసుకెళ్తారు అక్కడ 8 గంటల తర్వాత చేనేత వస్త్రాల తయారీ గురించి అడిగి తెలుసుకుని రాష్ట్రంలో వివిధ రకాల చేనేత ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించడం జరుగుతుంది.

## ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మిల్లర్లు మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి వేగవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి కలెక్టర్ వేబిక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దాన్యం కొనుగోలు సెంటర్ నుండి ఎగుమతి అయి వచ్చిన లారీలను వెంటనే మిల్లర్లు మిల్లుల వద్ద వేగంగా దిగుమతి చేసుకోనెలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మిల్లర్లు తప్పనిసరిగా హమాలీల సంఖ్యను పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు వచ్చిన వెంటనే ధాన్యం ఎగుమతి త్వరగా అయ్యేలా చూడాలని సెంటర్ ఇన్చార్జిలకు కలెక్టర్ ఆదేశించారు. గన్ని బ్యాగుల కొరకు సెంట్రించార్జిలు ముందు రోజే వివరాలు పంపాలని తెలిపారు. ఎండలు బాగా ఉన్నందున సాయంత్రం నుండి రాత్రి వేళలో ధాన్యం కొనుగోలు సెంటర్లో వద్ద లైట్లు ఏర్పాటు చేసి ధాన్యం ఎగుమతి జరిగేలా చర్యలు తీసుకోవాలని సెంటర్ ఇన్చార్జిలకు కలెక్టర్ పేర్కొన్నారు. హమాలీలు గ్రామం లోని ఒక ధాన్యం కొనుగోలు సెంటర్ పూర్తయిన వెంటనే వెళ్ళిపోకుండా ప్రక్కనే ఉన్న మరొక దాన్యం కొనుగోలు సెంటర్ వద్దకు వెళ్లి ఎగుమతి దిగుమతులలో పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సెంటర్ ఇన్చార్జీలు జాగ్రత్తగా వ్యవహరించాలని, ధాన్యం లోడు త్వరగా అయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు. సెలవు రోజుల్లో కూడా మిల్లుల వద్ద దిగుమతి జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు .మండలాల వారిగా దాన్యం కొనుగోలు, అలాగే మిల్లుల వద్ద దిగుమతి గురించి కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సెంటర్ ఇన్చార్జిలకు కలెక్టర్ ఆదేశించారు .సంబంధిత అధికారులు ప్రతిరోజు కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని త్వరగా ధాన్యం ఎగుమతి దిగుమతులు జరిగేలా చర్యలు తీసుకోవాలని వారం రోజులలోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. వెబ్ ఎక్స్ వీడియో సమావేశంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డి సి ఓ పద్మ, డిఎం సివిల్ సప్లై ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్ నాయక్, డిఎం మార్కెటింగ్ శర్మ, అధికారులు అన్ని మండలాల కొనుగోలు కేంద్ర సెంటర్లో ఇన్చార్జీలు సిబ్బంది పాల్గొన్నారు.

## కుడి చేతితో ఇచ్చారు.. ఎడమ చేతితో లాగేశారు

**(మొదటి పేజీ తరువాయి..)**

సదుపాయాల కల్పన నిమిత్తం మంజూరు అయిన నిధులు ఇలా వచ్చి.. వచ్చి అలా వెనక్కు వెళ్లిపోయాయి. అలసే నిధుల కొరత నడుమ కొట్టుమిట్టాడుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కనీస వసతులు కరువై రోగులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఏడాది కాలంగా ఆస్పత్రుల అభివృద్ధికి నిధులు విడుదల కాకపోవడంతో స్థానిక వైద్యాధికారులే వేతనాల నుంచి ఆస్పత్రుల నిర్వాహణ కోసం ఖర్చులు చేస్తున్న సంఘటనలు జిల్లాలో లేకపోలేదు. గత ఆర్థిక సం.రానికి సంబంధించిన నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేయకుండా కేవలం 50 శాతం నిధులను మాత్రమే విడుదల చేసింది. ఇట్టి నిధులను మంజూరు చేస్తూ ఉత్తరులు జారీ చేసినప్పటికీ సదరు నిధుల మంజూరు సమాచారం క్షేత్ర స్థాయిలోని అధికారులకు తెలియకముందే తిరిగి వెనక్కు వెళ్లిపోయిన సంఘటన జిల్లా వైద్య ఆరోగ్య శాఖను కలవరపెడుతుంది. ఇదిలా ఉండగా ఆస్పత్రుల అభివృద్ధికి కేటాయించిన నిధులు వారం రోజులు తిరుగకముందే ఎందుకు వెనక్కు మల్లించారో ఇప్పటికే ఆ శాఖ అధికారులకే తెలియదంటే అతిశయోక్తి కాదు. వాస్తవంగా మార్చి 7వ తేదీన ఆస్పత్రుల నిర్వాహణకు అన్టైడ్ గ్రాంట్ కింద పిహెచ్సిలకు రూ. 61,579, ఏరియా ఆస్పత్రులకు, కమ్యూనిటి హెల్త్ సెంటర్లకు రూ. 2,25,155 చొప్పున యాదాద్రి భువవనగిరి జిల్లాకు రూ. 21,93,779లను విడుదల చేసింది. మార్చి 8,9 తేదీల్లో రెండో శనివారం, ఆదివారం పోగా మిగిలిన వారం రోజులు గడువకముందే ప్రభుత్వం విడుదల చేసిన సదరు నిధులను వెనక్కు తీసుకుంది. ఏళ్ల తరబడి నుంచి నిధులు అందక ఒకవైపు, వచ్చిన నిధులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఖాతాల్లో జమ చేసుకోకుండా వచ్చినట్లు వెనక్కు మల్లడంతో ఆస్పత్రుల్లో అభివృద్ధి కుంటుపడే వాతావరణం కొట్టోచ్చినట్లు కన్పిస్తుంది. యాదాద్రి జిల్లాలోని మారుమూల ప్రాంతాలైన అడ్డగూడూరు, గుండాల, మోత్కురు, రాజాపేట, మోటకొండూరు, ఆత్మకూర్, తుర్కపల్లి తదితర మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిధుల లేమితో రోగులకు మౌలిక సదుపాయాలను కల్పించడానికి స్థానిక వైద్యాధికారులే పడరాని పాట్లు పడుతున్నారు. వాస్తవంగా ఈ నిధులు అందితే ఆస్పత్రుల నిర్వాహణతో పాటు పారిశుద్యం, విద్యుత్, మంచినీటి సౌకర్యం తదితర కనీస వసతులు కల్పించే అవకాశాలు ఉన్నాయి. కానీ నిధులు వెనక్కు మల్లడంతో కనీస వసతులు కరువై ఇటు రోగులు, అటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇబ్బందులు పడుతున్న సంఘనటలు ఉన్నాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పర్యవేక్షణలో 4 బస్తి దావఖానాలు, 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 కమ్యూనిటి హెల్త్ సెంటర్లు కొనసాగుతున్నాయి నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న పిహెచ్సిలకు విడుదలై వెనక్కు మల్లిన అన్టైడ్ నిధులను తిరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అందేలా అందుకు సంబంధించిన ఆ శాఖా ఉన్నతాధికారులు ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఆస్పత్రుల నిర్వాహణకు గాను రూ. 7,65,37,357లు విడుదల అయితే అందులో యాదాద్రి జిల్లాకు రూ. 21,93,779, సూర్యాపేట జిల్లాకు రూ. 22,55,358, నల్లగొండ జిల్లాకు రూ. 34,44,616ల చొప్పున నిధులు విడుదలై వారం తిరుగకముందే తిరిగి ప్రభుత్వ ఖజానాకు వెళ్లిపోయాయి.

## భూ సమస్యలు భూ భారతి (ఆర్. ఓ. ఆర్ ) చట్టం ద్వారా పరిష్కారం

**(మొదటి పేజీ తరువాయి..)**

పరిష్కరిస్తారు. రెవెన్యూ సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో రెవెన్యూ అస్త్రాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలోని రైతులను వారి భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలను తెలియజేయాలని, ఆ పై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం అనంతరం చేయడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్, మార్పులు చేర్పులు, ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే మీ గ్రామంలోనే మీ ఇంటి దగ్గరకే వచ్చి రెవెన్యూ అధికారులు సమస్య పరిష్కరిస్తారన్నారు. భూ భారతి లో దరఖాస్తు పెట్టుకుంటే , రైతులు అర్జీతోపాటు పాస్ పుస్తకం, సమస్యలకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందజేయాలని, అందజేసిన రోజే రెవెన్యూ అధికారులు మీ గ్రామంలోనే పరిశీలించి ,కోర్టు పరిధిలో ఉన్న ఆర్జీల మినహా మిగతా వాటిని పరిష్కరిస్తారన్నారు. సమస్య యొక్క దరఖాస్తులను రెవెన్యూ అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. తీసుకున్న ప్రతి అర్జీని కంప్యూటర్లో నమోదు చేసి రసీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. తీసుకున్న అర్జీలను అదే రోజు గ్రామంలో పరిశీలించి అవసరం అయితే క్షేత్రస్థాయిలో విచారిస్తారన్నారు. వివాదాలు లేని అర్జీలను పరిశీలించి రెవెన్యూ దస్త్రాలను ప్రక్షాళన చేసి పరిష్కార పత్రాలను జూన్ 2వ తేదీ న అందజేస్తారన్నారు. భూ భారతి సేవలు గ్రామంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామ రెవెన్యూ సదస్సులలో సంబంధిత అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అమెరికాలో పందెనపల్లి విద్యార్థిని ప్రియాంకరెడ్డి మృతి





కట్టంగూర్, మే 14, ప్రభాతవార్త

అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసిన ఓ యువతి.. ఉద్యోగ కల సాకారమయ్యే వేళ అనారోగ్యంతో కన్నుమూయడం అందరిని కలచివేసింది. దీంతో కూతురి భవిష్య త్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆమె తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ విషాదకర వార్తకు సంబంధించిన వివరాలకు వెళ్తే నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని పందెనపల్లి గ్రామానికి చెందిన కొండి వెంకట్ రెడ్డి, శోభారాణి దంపతులకు కుమారుడు, కుమార్తె ప్రియాంక(26) ఉన్నారు. ప్రియాంక ఢిల్లీలో అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేసి, 2023 జనవరిలో అమెరికా లోని అలబామా యూనివర్సిటీలో ఎమ్మెస్సీలో చేరింది. పీజీ పూర్తి చేసి, పార్ట్ టైం వర్క్ చేస్తూ ఉద్యోగయత్నాల్లో ఉంది. ఈ నెల 6న తండ్రి వెంకట్ రెడ్డి ప్రియాంకకు ఫోన్ చేయగా, దంత సంబంధిత అనారోగ్యంతో 3 రోజులుగా ఆస్వతగా ఉందని తెలిపింది. ఇన్సూరెన్స్ లేకపోవడంతో చికిత్స కోసం ఎక్కువ వ్యయం అయిందని, ఇన్సూరెన్స్ కు దర ఖాస్తు చేశానని పేర్కొంది. మరుసటి రోజే ఇన్సూరెన్స్ అప్రూవల్ కాపీని తీసుకుని ఆసుపత్రికి వెళ్లింది. పరీక్షి ంచిన ఆసుపత్రిలో చేరాలని సూచించారు. తాను అనుకోకుండా ఆసుపత్రికి వచ్చానని, తర్వాత మళ్లీ వస్తానని ఆమె వెళ్లిపోయింది. భారత కాలమానం ప్రకారం ఈ నెల 6న స్నానం చేసేందుకు వెళ్లిన ప్రియాంక బాత్రూంలో పడిపో యింది. స్నేహితులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా సమీపంలోని సూపరెస్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న ప్రియాంకను పరిశీలించిన వైద్యులు ఆమె బ్రెయిన్ డెడ్ అయిందని నిర్ధారించారు.

వెంటిలేటర్ అమర్చి ఒక రోజు వైద్యం అందించారు. తల్లిదండ్రులు, ప్రియాంక బంధువులతో ఫోన్లో మాట్లాడిన అనంతరం వెంటిలేటర్ తీసివేయడంతో ప్రియాంక ఈ నెల 8న మృతిచెందింది. బుధవారం ఆమె మృత దేహాన్ని కట్టంగూరు మండలంలోని పందెనపెల్లికి తీసుకువచ్చారు. దీంతో ప్రియాంక కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. గ్రామంలో విషాదఛాయలు అలముకు న్నాయి. కుటుంబ సభ్యులు బుధవారం ప్రియాంక డెడ్ బాడీని స్వగ్రామానికి తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. టిపిసి సి రాష్ట్ర మాజీ కార్యదర్శి దైద రవీందర్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ లు మృతదేహాని సందర్శించి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండల్, కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, టిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా సినియర్ గుండాల మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ ముప్పిడి యాదయ్య, చిట్యాల రాజిరెడ్డి, కట్టంగూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రమేష్, గద్దపాటి నర్సింహా, సుధాకర్, యాదగిరి, చింత నాగార్జున, నిమ్మనగోటి శివ, వరికుప్పల సంపత్, తండు సోములు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, ఐటి పాముల శేఖర్, వంటపాక నక్షత్, శ్రీను, ప్రకాష్, సురేందర్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో గృహిణి ఆత్మహత్య

చౌటుప్పల్, మే 14 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన గోశిక నవ్య(34) మంగళవారం క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, మృతురాలి తమ్ముడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొయ్యలగూడెంకు చెందిన గోశిక భాస్కర్ భార్య అయిన మృతురాలు నిత్యం కుటుంబ కలహాలతో తీవ్ర మనస్థాపం చెందిందని, భరించలేక ఇంట్లో క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. ఈ మేరకు మృతురాలి సోదరుడు పాలాది రాఘవేంద్ర బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## వెల్మకన్నెలో భూ ఆక్రమణలపై గ్రామస్తుల రిలే నిరాహార దీక్షలు



గట్టుప్పల్,14మే,ప్రభాతవార్త:

గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో భూ సేకరణ భూములు ఆక్రమణకు గురవుతున్నా సంబందిత అధికారుల నిర్లక్ష్యధోరణి కొనసాగుతుందని గ్రామస్తులు ఆరోపించారు.సమస్యకు పరిష్కారంలేక,బాధితులు న్యాయం కోసం నెలల తరబడి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో గ్రామ ప్రజలు రిలేనిరాహార దీక్షలు ప్రారంభించారు.1999లో టిడిపి ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించింది. అయితే అప్పటి పరిస్థితుల్లో చాలామంది ఇళ్లు నిర్మించుకోలేకపోయారు.అనంతరం భూమిని స్వాధీనం చేసుకుని గ్రామాభివృద్ధికి వినియోగించేందుకు గ్రామసభ తీర్మానం చేసి సంబంధిత అధికారులకు పంపించింది.కానీ అభివృద్ధి పనులు చేపట్టకుండా ఉండటంతో పక్కన ఉన్న పట్టాదారులు దానిని ఆక్రమించారు. గత నెల 21న సర్వేయర్ సాయంతో నిర్వహించిన సర్వేలో 55నెంబర్ సర్వేలో 2ఎకరాల,37గుంటల భూమి పట్టాదారునికి కొలిచి ఇచ్చినట్లు నమోదు అయ్యింది. అదే భూమిలోని మిగిలిని 6 ఎకరాల్లో ఒక ఎకరం ఆక్రమించబడినట్లు పంచనామా చేయబడింది.కాగా పంచనామా పత్రం ఇవ్వమన్నా అధికారులు తప్పించుకునే విధంగా వ్యవహరించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు పలుమార్లు ఎమ్మార్వో,ఆర్డీవోలతోపాటు కలెక్టర్‌కు ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు.చివరికి 14-5-2025న అధికారులు మరోసారి సర్వే చేయకుండా పక్క పట్టాదారులకు నోటీసులు పంపి,అసంబదిత కారణాలు చూపుతూ సమస్యను మరింత సంక్లిష్టం చేశారని విమర్శిస్తున్నారు.ఈ వ్యవహారంపై గ్రామ ప్రజలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సర్వే పూర్తి చేసి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నారు.

## వడదెబ్బకు గురై వృద్ధుడు మృతి

మాడుగులపల్లి, మే 14ప్రభాత వార్త

అధిక ఎండల తీవ్రత వలన మండలం లోని, తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపు దాసు చిన్న ముత్తయ్య (65) తన వ్యవసాయ భూమి వద్దకు ఎండలో వెళ్లి రావడం తో వడదెబ్బ తగిలి, అస్వస్థతకు గురై,మృతి చెందినట్లు మృతుని బంధువులు తెలిపారు. విషయం తెలిసి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, నాయకులు గడ్డం శ్యాం సుందర్ రెడ్డి జెర్రి పోతుల రాములు గౌడ్, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు తెలిపారు.

## అప్పన్నపేట దేవాలయంలో చోరీ

గరిడేపల్లి మే 14 ప్రభాతవార్త :

పాత అప్పన్నపేట గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది.



గుర్తుతెలియని దొంగలు దేవాలయం తాళం పగల కొట్టి లోపలికి ప్రవేశించి స్వామివారి కి చెందిన 15 తులాల వెండి కిరీటం తో పాటు ఉండి తాళం పగలగొట్టి అందులోని నగదును అపహరించారు. ఆలయ పూజారి నరసింహచార్యులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం గ్రామానికి చెందిన కొందరు మహిళలు ఆలయం ఎదురుగా ఉన్న మంచినీటి కోసం బోరు వద్దకు వెళ్లారు. ఆ సమయంలో దేవాలయం తాళం పగిలి ఉండటాన్ని గమనించిన వారు వెంటనే పూజారికి సమాచారం అందించారు. పూజారి వెంటనే ఆలయానికి వచ్చి పరిశీలించిగా వెండి కిరీటం హుండీలో నగదు మాయమైనట్లు గుర్తించారు. ఈ విషయాన్ని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. గరిడేపల్లి ఎస్ఐ నరేష్ సంఘటన స్థలానికి చేరుకుని దేవాలయంలో చోరీకి గురైన వస్తువుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మూసీ నదిలో మృతదేహం లభ్యం

వలిగొండ మే 14 ప్రభాతవార్త



మండలంలోని సంగం గ్రామ శివారు భీమ లింగం కత్వ సమీపంలో మూసీ నదిలో బుధవారం మృతుదేమో లభ్యమయింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై యుగంధర్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకి తీసి గుర్తించగా భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం చెందిన బేర సురేష్ (40)గా గుర్తించారు. మృతుడు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడని, మృతిని మెడ చుట్టూ గాయాలై మూసీ నదిలో శవమైతేలాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి గ్రామ పంచాయతీ సెక్రెటరీ జితేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు..

# నేరాలు-దారుణాలు

## పులిగిల్ల జ్యోతి మృతికి సంతాపం

కట్టంగూర్, మే 14, ప్రభాతవార్త



మ్తండలంలోని కలిమేర గ్రామానికి చెందిన నిరుపేద మహిళ పులిగిల్ల జ్యోతి అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్నరాజ్ జ్యోతి మృతదేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, పిఎసియస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, టిఆర్ఎస్ నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, మేకల రమేష్, తండు సోమయ్య, కుంచం సంపత్, కత్తుల నాగయ్య. గదపాక శంకర్, సత్యనారాయణ, పుదీటి సత్యనారాయణ, కత్తుల వెంకన్న, పుదుటి పరమేష్, ముసుకు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లు అరెస్ట్

కోదాడ మే 14 ప్రభాతవార్త..

. మండల పరిధిలోని కూచిపూడి శివారులో పేకాడుతున్న వ్యక్తులని పట్టుబడి చేసినట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కూచిపూడి శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని 2900 నగదు రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మనస్థాపంతో యువకుని ఆత్మహత్య

. కోదాడ మే 14 ప్రభాతవార్త.

. బీటెక్ లో ఫెయిల్ కావడంతో మనస్థాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని గుడిబండలో బుధవారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కీర్తి వివేక్ హైదరాబాదులో బీటెక్ చదువుతున్నట్లు తెలిపారు. బిటెక్ ప్రథమ సంవత్సరంలో మూడు సబ్జెక్టులు ఫెయిల్ కావడంతో మనస్థాపం చెంది తన ఇంట్లో బాత్రూంలో చేయి, మెడ కోసుకొని మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుని తండ్రి కీర్తి ఉపేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్ చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

మూసీ నదిలో మృతదేహం లభ్యం వలిగొండ మే 14 ప్రభాతవార్త మండలంలోని సంగం గ్రామ శివారు భీమ లింగం కత్వ సమీపంలో మూసీ నదిలో బుధవారం మృతుదేమో లభ్యమయింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై యుగంధర్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకి తీసి గుర్తించగా భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం చెందిన బేర సురేష్ (40)గా గుర్తించారు. మృతుడు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడని, మృతిని మెడ చుట్టూ గాయాలై మూసీ నదిలో శవమైతేలాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి గ్రామ పంచాయతీ సెక్రెటరీ జితేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు..

## బొలెరో వాహనం, ట్రాక్టర్ " ఢీ ".. ఒకరు మృతి

మాడుగులపల్లి, మే 14ప్రభాత వార్త



నార్కెట్ పల్లి, అద్దంకి రాష్ట్ర రహదారి పై, బుధవారం ఉదయం 6 గంటల సమయం లో మిర్యాలగూడ నుంచి నల్లగొండ వైపు వెళుతున్న ట్రాక్టర్ ను,బులెరో వాహనం,వెనుక నుంచి ఢీకొట్టిన ఘటనలో, నల్లగంతుల రామయ్య(55) మృతి చెందాగా, గంధం వీరయ్య (45) కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి నట్లు ఎస్ ఐ కృష్ణయ్య తెలిపారు. వివరాలలోకి వెళితే మాడుగులపల్లి గ్రామ శివారులో ని నార్కెట్ పల్లి రాష్ట్ర రహదారి పై భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో, బులెరో వాహనం, ట్రాక్టర్ ను ఢీ కొట్టిన ఘటనలోమిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామానికి చెందిన 8 మంది ట్రాక్టర్ పై చేపలు పట్టేందుకు వెళుతున్న క్రమంలో ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదం లో నల్లగంతుల రామయ్య (50) మృతి చెందగా, గంధం వీరయ్య(46) కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి లోచేర్చినట్లు పోలీసులు తెలిపారు. మృతుని భార్య నల్లగంతుల నాగమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కృష్ణయ్య తెలిపారు.

# అర్హులందరికి రాజీవ్ యువ వికాసం రుణాలు మంజూరు చేయాలి



**మునగాల మే 14 ప్రభాతవార్త**

రాజీవ్ యువ వికాసం సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికి రుణాలు మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం మాట్లాడుతూ రుణాల మంజూరు కోసం విధించిన నిబంధనలను వెంటనే విరమించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అనేక షరతులు విధించి రుణ లబ్దిదారుల సంఖ్యను తగ్గించడానికి అధికారులు చేసే ప్రయత్నాలనువిరమించుకోవాలని లేని పక్షంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభసభ్యుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో దరఖాస్తు దారులకు అండగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాజీవ్ యువ వికాసం రుణాల మంజూరు కోసం క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్ (సిబిల్) ను ప్రమాణికంగా చూడొద్దని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాల మంజూరు విషయంలో సిబిల్ ఉంటేనే రుణాలు వస్తాయని, లేకపోతే రుణాలు రావని రాష్ట్రంలోని జిల్లాల అధికారులు అంటున్నారని, దీంతో యువత తీవ్ర అందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇటు ఉద్యోగాలు రాక, అటు స్వయం ఉపాధి కోసం రుణాలు అందక యువశక్తి నిర్వీర్యమయ్యే అవకాశం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సిబిల్ చాలా తక్కువగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలకు న్యాయం జరుగుతుందన్న ఆశతో యువత ఉండేదని, ఇప్పుడు ఇలాంటి కఠినతరమైన నిబంధనలు పెట్టి యువత భవిష్యత్తును అందకారంలోకి నెట్టి వేస్తోందని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు సబ్సిడీ కింద రుణాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దీని బడ్జెట్ ను రూ.6వేల కోట్ల నుంచి రూ.15వేల కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. రుణాల మంజూరులో స్థానిక ఎమ్మెల్యే, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సెలక్షన్ ప్రాసెస్ లో బ్యాంకుల జోక్యం లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.




## అనాధాశ్రమంలో వృద్ధులకు మజ్జిగ పంపిణీ



**మునగాల మే 14 ప్రభాతవార్త**

అనాధాశ్రమంలో వృద్ధులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్నిబిసి విద్యార్థి సంఘం నాయకులు రామకృష్ణ చేశారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ యాదవ్ కుమారుడు అరుణ్ భవిష్య పెళ్లిరోజు సందర్భంగా వృద్ధులకు మజ్జిగ పంపిణీ చేసి వారి దాహార్తి తీర్చినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ శుభకార్యాలు సమయంలో వృద్ధుల ఆకలి తీర్చే విధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఆశ్రమానికి తమ వంతు సహకారాన్ని ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ , జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలు, శిక్షల పై అవగాహన



**నడిగూడెం, మే 14, ప్రభాతవార్త:**

వల్లాపురం గ్రామంలో బుధవారము పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్‌లు మాట్లాడుతూ ప్రజలకు చట్టాలు, శిక్షలు గురించి పోలీసు ప్రజా భరోసాలో వివరించారు. క్రమశిక్షణ కలిగి ఉండాలి. గ్రామంలో ప్రశాంత వాతవరణం ఉంటే భవిష్యత్తులో యువత మంచి మార్గంలో నడుస్తారు అన్నారు. పిల్లలను బాగా చదివించి ఉన్నత ఉద్యోగులుగా, ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దాన్నారు. గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని, ప్రస్తుత సమాజంలో సాంకేతికత పాటు సైబర్ మోసాలు పెరిగినాయి, సైబర్ నేరగాళ్లు అత్యాశ చూపుతూ ఆర్థిక నష్టాన్ని కలిగిస్తారు, కష్టం చేసుకున్న డబ్బులు దొంగిలి స్తారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బహుమతులు వచ్చా యి, మంచి లోన్ అవకాశం ఉన్నది అంటే నమ్మవద్దు అన్నారు. పథకాల పేరిట వేలిముద్రలు కావాలంటూ సంప్రదిస్తారు ఇలాంటి వారిని నిర్ధారిం చుకోకుండా వివరాలు ఇవ్వవద్దు అన్నారు. మీ పిల్లలు, మీ వాళ్ళు కేసుల్లో చిక్కుకున్నారు అంటూ సిఐడి, సిఐబి అంటూ ఫోన్ చేసి భయపెడతాడు డబ్బులు ఇస్తే కేసు నుండి తప్పిస్తాము అంటారు ఇలాంటివి నమ్మి డబ్బులు చెల్లించవద్దు అన్నారు. అపరిచితులు మీ వ్యక్తి గత వివరాలు ఏటీఎం, పిన్, ఓటిపి అడిగిన, బెదిరించిన, డబ్బులు అడిగినా ఇవ్వవద్దు అన్నారు. ఏటీ ఎం సెంటర్ల వద్ద సమహం చేస్తాం అని మోసగాళ్ళు నకిలీ ఏటీఎం కార్డు లు మార్పు చేసి డబ్బులు దోచుకుంటారన్నారు. ఎవ్వరూ అత్యాశకు పోయి నష్టపోవద్దు అన్నారు. గ్రామంలోకి గంజాయి లాంటి మత్తు పదార్థాలను రానివ్వద్దుని, గంజాయి మత్తులో నేరాలకు పాల్పడుతున్నారు అన్నారు, గంజాయి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దు, దీని వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు,

## ఎఫ్ సెట్ లో 41 వ ర్యాంకు



**నడిగూడెం, మే 14, ప్రభాతవార్త:**

మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన ఆర్. ప్రణీత్ రెడ్డికి ఎఫ్ సెట్ లో 41వ ర్యాంకు సాధించారు. ఇంటర్మీడియట్లో 984 మార్కులు సాధించారు. జేఈఈ మెయిన్స్లో ఆల్ ఇండియాలో 462వ ర్యాంకు సాధించారు. ప్రాథమిక విద్య కోదాడ, ఇంటర్మీడియట్ విజయవాడలో పూర్తి చేశారు. సాఫ్ట్వేర్ ఇంజనీర్ కావాలన్నదే తన లక్ష్యమని ప్రణీత్ రెడ్డి తెలిపారు. ప్రణీత రెడ్డి తండ్రి అనంతగిరి మండలం పాలారం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఎఫ్ సెట్ లో 41వ ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు, స్నేహితులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

## వయోపరిమితి పెంపునకు డిమాండ్

**నడిగూడెం, మే 14, ప్రభాతవార్త:**

లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణకు నోటిఫికేషన్ లో పేర్కొన్న విధంగా కాకుండా వయోపరిమితిని పెంచాలని నిరుద్యోగులు కోరుతున్నారు. బీసీలకు 40 సంవత్సరాలు, ఓసీలకు 35 సంవత్సరాలు, ఎస్సీ ఎస్టీలకు 42 సంవత్సరాలకు వయోపరిమితి పెంచితే దరఖాస్తులు చేసుకోవడంతోపాటు ఎంతో మందికి ప్రయోజనం కలుగుతుందంటున్నారు. ఈ శిక్షణకు ఎంతోమంది ఐటిఐ, బీటెక్(సివిల్), సిటీ సర్వేయింగ్, పూర్తి చేసిన అభ్యర్థులు ఉన్నారు. ఎంతోకాలంగా సర్వేయర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ కాలేదు. సంవత్సరాల తరబడి అర్హత కలిగిన అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. దరఖాస్తు చేసుకునేందుకు అర్హత వయసు పెంచితే సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ప్రయోజనం కలుగుతుందని అంటున్నారు. సంబంధిత కోర్సులను పూర్తి చేసి కూడా ఉపయోగం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వము పున పరిశీలన చేసి వయో పరిమితిని పెంచేలా చర్యలు తీసుకోవాలని పలువురు నిరుద్యోగ అభ్యర్థులు కోరుతున్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్

**నడిగూడెం, మే 14, ప్రభాతవార్త:**

సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సరకాలం పైగా అయినప్పటికీ చేసిన పనులకు నేటికీ బిల్లులు చెల్లించకపోవడంతో తాజా మాజీ సర్పంచులు ఇబ్బందులకు గురవుతున్నారు. అప్పులు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టగా నేటికీ బిల్లులు పెండింగ్ లో ఉండడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. గత కొంతకాలంగా బకాయి బిల్లులు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వస్తున్నప్పటికీ కొంత మేరకు బిల్లులు చెల్లించారు. ఇంకా కోట్ల రూపాయల్లో బిల్లులు బకాయి పడడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో ముమ్మరంగా అభివృద్ధి పనులు చేపట్టారు. ఎన్నికల ముందు బిల్లులు వస్తాయని ఆశించినప్పటికీ రాకపోవడంతో కొత్త గవర్నమెంట్ ఏర్పడిన తర్వాత చెల్లిస్తుందని ఆశించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో కొంతమేరకు కాంగ్రెస్ ప్రభుత్వము బకాయి బిల్లులు చెల్లించినప్పటికీ ఇంకా పెండింగ్లో ఉన్నాయి. 2024 జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగిసింది. నాటినుండి ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలు కొనసాగుతున్నాయి. నేటికీ బిల్లులు మంజూరు కాలేదు. ప్రత్యేక అధికారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిధులు మంజూరు కాకపోవడంతో కార్యదర్శులు సొంతంగా ఖర్చులు పెట్టుకొని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఇబ్బందులను గుర్తించి బకాయి పడ్డ బిల్లులను వెంటనే చెల్లించాలని తాజా మాజీ సర్పంచులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మేరకు రాష్ట్ర సర్పంచ్ల సమాఖ్య సభ్యులు ప్రభుత్వానికి విన్నవించారు.

## కాల్వ లైనింగ్ పనులు చేపట్టాలి

**నడిగూడెం, మే 14, ప్రభాతవార్త:**

మండల పరిధిలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ లైనింగ్ దెబ్బతిన్నందున మరమ్మతులు చేపట్టాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలో రామాపురం నుండి రామచంద్రాపురం వరకు కాల్వ లైనింగ్ దెబ్బ తిన్నదని అన్నారు. కాల్వ కట్టలు బలహీనంగా తయారై బుంగలు పడే అవకాశం ఉందన్నారు. వానాకాలం పంటల సాగు కు ఎడమ కాలువ నీరు విడుదల చేసినప్పుడు లైనింగ్ మరమ్మతులు జరిపించకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి అన్నారు. కాల్వ లైనింగ్ అధ్వానంగా ఉందన్నారు. పలుచోట్ల పూర్తిగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు. ఎడమ కాలువ నీరు విడుదల చేయకముందే లైనింగ్ మరమ్మతులు జరిపిస్తే బాగుంటుందని ఆయన అన్నారు.

## భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలి

**నడిగూడెం, మే 14, ప్రభాతవార్త:**

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకుగాను మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇంటర్మీడియట్ విద్యా విధానంలో వినూత్న మార్పులను, సంస్కరణలను ప్రవేశపెడుతున్న ప్రభుత్వము మధ్యాహ్న భోజనాన్ని కూడా అమలు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ కాలేజీల్లో ఆశించిన స్థాయిలో విద్యార్థులు చేరకపోవడంతో కళాశాలల ఉనికి ప్రమాదకరంగా తయారైంది. దీంతో లెక్చరర్లు ఇబ్బందులు పడక తప్పడం లేదు. గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులను చేర్పించేందుకు ముందస్తుగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులను, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను కలిసి ప్రభుత్వ కాలేజీల్లో చేరాలని కోరుతున్నారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధనతో పాటు ఎంసెట్ శిక్షణ కూడా ఇస్తున్న విషయాన్ని తెలియజేస్తున్నారు. మంచి ఫలితాల సాధనకు ప్రత్యేక తరగతులను కూడా నిర్వహిస్తున్నామని లెక్చరర్లు పేర్కొంటున్నారు. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో విద్యార్థుల సంఖ్య నమోదు కాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టి అమలు చేయడంతో పాటు హాస్టల్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తే ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెరిగి అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని విద్యార్థులు, తల్లిదండ్రులు అంటున్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం వినతి



**మునగాల మే 14 ప్రభాతవార్త**

బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ డిపో నుండి మునగాల మండల కేంద్రము మీదుగా గణపవరం, తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి ,వెలిదండ , కీతవారి గూడెం మరియు హుజూర్నగర్ వరకు బస్సు సౌకర్యం లేక నాలుగు మండలాల ,రైతులు, ప్రజలు ,వృద్ధులు, వికలాంగులు విద్యార్థినీ, విద్యార్థులు వ్యాపారస్తులు, చాలా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు.. జూన్ నెలలోకాలేజీలు ,స్కూల్స్ ,ఉన్నందున విద్యార్థిని, విద్యార్థులకు చాలా ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే విన్నవించడం జరిగిందన్నారు. తక్షణమే రెగ్యులర్ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ రావు కొక్కిరేణి సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం కోదాడ టౌన్ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు, గ్రామశాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు, నందిగామ సైదులు, రేఖ లింగయ్య పాల్గొన్నారు.

# మునుగోడు అభివృద్ధిపై ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ

### -మునుగోడు- దుబ్బకాలువ రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టాలి
### -కరెంట్ సమస్యలపై వెంటనే నివేదిక ఇవ్వాలి



మునుగోడు మే 14 ప్రభాత వార్త

మునుగోడు అభివృద్ధికి సంబంధించి కీలక అంశాలపై ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవచూపారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన స్థానిక నాయకులతో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. మునుగోడు టౌన్ నుండి దుబ్బకాలువ మీదుగా లక్ష్మీ ద్రేవిగూడెం వెళ్ళే రోడ్డు పూర్తికాలేదని స్థానిక నాయకులు తెలపగా, ఎమ్మెల్యే వెంటనే పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యుత్ సమస్యల నేపథ్యంలో, మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో కరెంట్ సమస్యలను గుర్తించి నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యే ముఖ్య నాయకులను ఆదేశించారు. ఈ మేరకు నిన్న విద్యుత్ శాఖ సిఎం డి ముషారఫ్ తో సమావేశమై సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి చేశారు. గట్టుప్పల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు ఇప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేసే అధికారం లేదని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే జిల్లా ఎస్పీతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర డిజిపి జితేందర్ తో ఫోన్‌లో మాట్లాడి, గట్టుప్పల్ స్టేషన్‌కు పూర్తి స్థాయి ఎఫ్ఐఆర్ అధికారం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, చండూరు రెవెన్యూ డివిజన్‌కు పోలీసులు డివిజన్ స్థాయిని (డీఎస్పీ స్థానం) మంజూరు చేయాలని కోరారు. దీనిపై డిజిపి స్పందిస్తూ, త్వరలో నివేదిక తెప్పించి పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లి రాంనగర్ ఏఎన్ఎంను సస్పెండ్ చేయాలి

### గ్రామస్తుల ఆందోళన,వినతిపత్రం అందజేత

చింతపల్లి,14మే,ప్రభాతవార్త:

చింతపల్లి మండల పరిధిలోని విటినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోలేపల్లి రాంనగర్ పల్లె దవాఖాన ఎఎన్ఎంను సస్పెండ్ చేయాలని బుధవారం గ్రామస్తులు డా.వంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పోలేపల్లి రాంనగర్‌లో గత 7 సంవత్సరాలుగా ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న విజయలోక్ష్మి సరిగ్గా విధులకు హాజరు కాకుండా గర్భిణీలకు,బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందించకుండా,అదేవిదంగా గ్రామాలలో వృద్దులకు బిపి,షుగర్ టస్టులు,మెడిసిన్ అందివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.దూర ప్రాంతాల్లో ఉన్న తండాలలో చిన్న పిల్లలకు వ్యాక్సిన్ వేయడానికి వెళ్లకుండా పల్లె దవఖానాకు రండి వేస్తాను అని నెలలో రెండు సార్లు పల్లెదవాఖానాకు పిలిపించుకొని,అదికూడా ఆమె చెప్పిన సమయంలో రానియెడల వ్యాక్సిన్‌వేయకుండా వెళ్లిపోతుందన్నారు

ఇదేంటని ప్రశ్నించినవారిపై దుర్భాషలాడుతూ వారితో వితండవాదం చేస్తుందని,ఇట్టి విషయంపై పలుమార్లు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పలు వార్త పత్రికల్లో కథనాలు వచ్చినా,మండల,జిల్లా వైద్యాధికారులు మెమోలకే పరిమితం చేసినప్పటికీ తన తీరు మార్చుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలేపల్లి పల్లె దవాఖానా పరిధిలోని తక్కేళ్లపల్లి,బోటిమీది తండా,పోలేపల్లి రోటిగడ్డ తండా,గ్రామస్తులంతా కలిసి సుమారు వందమందితో సంతకాలు చేయించి ఏఈకి ఏఎన్ఎంను విధులనుండి తొలగించాలని వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు.

ఉదయం 9 గంటలనుండి4గంటల వరకు పల్లె దవాఖానలో వైద్య సేవలు అందించాల్సి ఉండగా,వారంలో 2రోజులు అది కూడా ఉదయం 11గంటలకు హాజరై 12:30 వెళుతుందని అన్నారు.ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి ఏఎన్ఎంపై చర్యలు తీసుకొని గ్రామస్తులకు న్యాయం చేయాలని,అలాగే పల్లెదవాఖానాలో మెరుగైన వైద్య సేవలు అందేలా నూతన ఏఎన్ఎంను,ఒక ఎంబిబియస్ డాక్టర్‌ను సమకూర్చాలని వినతిపత్రంలో కోరారు.లేనిఎడల కలెక్టర్‌కు వనతి పత్రం అందజేసి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.వినతిపత్రం అందజేసినవారిలో మునుకుంట్ల శేఖర్‌గౌడ్, తిరుపతి,శంకర్,సతీష్,వెంకటేష్,తదితరులు ఉన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

గట్టుప్పల్,14మే,ప్రభాతవార్త:



వేసవికాలంలో దొంగతనాలు, అగ్నిప్రమాదాలు ఎక్కువగా ఉంటాయని,రైతులు పూర్తి అప్రమతత్తఓ వ్యవహరించాలని గట్టుప్పల్ ఎస్ఐ గుత్త వెంకట్‌రెడ్డి అన్నారు.. వ్యవసాయ పొలాలవద్ద ఉంచిన మోటార్లు,ఇతర విలువైన పరికరాలను ఇంటివద్ద భద్రపరుచుకోవాలని సూచించారు. భద్రతా లోపాలవల్ల దొంగతనాల కేసులు నమోదుకాకుండా రైతులు సహకరించాలన్నారు.వరికోతల అనంతరం కళ్లాలవద్ద నిప్పు పెట్టడంవల్ల అగ్నిప్రమదాలు జరిగే అవకాశం ఉందని,రైతులు అలాంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. పశుపోషణ దారులు కూడా జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ సూచించారు. పశువులను మేతకై వదిలిపెట్టడంవల్ల అవి దొంగిలించబడటం,రోడ్లపైకి రావడంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని,ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. రైతులు, పశుపెంపకందారులు, గ్రామస్తులు సమర్ధవంతంగా సహకరిస్తే ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చని ఎస్ఐ తెలిపారు.

## కోడి వెంకన్నకు ఘన సన్మానం



చండూరు,14మే,ప్రభాతవార్త:

మాజీ కౌన్సిలన్ కోడి వెంకన్న పుట్టినరోజు సందర్భంగా బుధవారం చండూరు పట్టణ వాకింగ్ బ్యాచ్ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పలువురికి పంపిణి చేశారు.అనంతరం వెంకన్నను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలోవాకింగ్‌కమిటీ సభ్యులు పున్న సైదులు,కేసాని కరుణాకర్ రెడ్డి,హైమత్,గన్నవరం స్వామి,కంచనపల్లి నాగరాజు,మాదగోని ప్రతాప్,గంట శ్రీనివాస్, మాదగోని ఆంజనేయులు,కర్నాటి వెంకటేశం, మాదగోని శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి



చండూరు,14మే,ప్రభాతవార్త:

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు నాయకులు జెరిపోతుల ధనుంజయ అన్నారు.చండూరు మండల కేంద్రంలో మున్సిపల్ కార్మికులతో కలిసి ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధాలపై జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మికవర్గం రైతాంగం అంతా సిద్దం కావాలని అన్నారు.మున్సిపల్ కార్మికులకు డబల్ బెడ్రూంఇండ్లు,ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కాంట్రాక్ట్ విధానం రద్దు,కనీస వేతనం 26వేలు ఇవ్వాలని అన్నారు.వివిద విభాగాల్లో పని చేసేవారికి ప్రమోషన్లు,నాలుగు కోడ్‌ల రద్దు చేయాలన్నారు.ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెకు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ చండూరు అధ్యక్షులు కత్తుల సైదులు,ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి,బిపంగి నాగరాజు,కలమ్మ, అలివేలు,రవమ్మ, చంద్రమ్మ,రమేష్, రేణుక,ముత్తమ్మ, ఎల్లమ్మ,రజిత, బక్కమ్మ,యాదయ్య,చిన్నరాజు, పెద్ద వెంకన్న, కృష్ణయ్య, సుధాకర్;వెంకన్న, రాము,రామచంద్రం,నరసింహా,తదితరులు పాల్గొన్నారు.

## నరసింహకు సిపిఐ నాయకుల నివాళి

చండూరు,14మే,ప్రభాతవార్త:

ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు దోటి వెంకన్న తండ్రి దోటి నరసింహా దశదిన కార్యక్రమంలో బుధవారం సిపిఐ నాయకులు పలువురు నరసింహకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు నలపరాజు రామలింగయ్య, నలపరాజు సతీష్‌కుమార్, పల్లె యాదయ్య, తిప్పర్తి రాములు, బరిగల వెంకటేష్,కర్నాటి వెంకన్న,బండమీది వెంకన్న,సిహెచ్‌ఉశయ్య,ఇరిగి సంజీవ,జల్ల శీను, దోటి భిక్షం,గడ్డం నవీన్‌పాల్గొన్నారు.




## యాదయ్యను పరామర్శించిన బీజేపీ నాయకులు



మునుగోడు మే 14 ప్రభాత వార్త

ఇటీవలి కాలంలో హార్ట్ స్ట్రోక్ తో చికిత్స పొందిన మునుగోడు మండల దళిత మోర్చా అధ్యక్షులు పందుల యాదయ్య ను బుదవారం బీజేపీ నాయకులతో కలిసి మండల పార్టీ అధ్యక్షులు పెంబల జానయ్య పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి త్వరగా పూర్తి ఆరోగ్యంతో తిరిగి రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్య, సీనియర్ నాయకులు కంభంపాటి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఒడిగస్వామి, బూత్ అధ్యక్షులు పోల వెంకన్న, పెరుమాళ్ల శ్రీరామ్, సందీప్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 14

నార్కట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం బుధవారం నార్కట్ పల్లిలోని హోటల్ వివేరాలో ఘనంగా నిర్వహించారు.ఆ పాత మధుర జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ, తమ తమ అనుభవాలను పంచుకుంటూ ఆత్మీయంగా కబుర్లు చెప్పుకుని సరదాగా గడిపారు.ఈ కార్యక్రమం లో మట్టపల్లి నాగరాజు, కట్టాంగూర్ సత్యనారాయణ, బైరోజు రవి, కొప్పు నాగరాజు, ఎండి.నావజ్ ఖాన్, మైల ఐలయ్య,ఎండి.సుభాన్, తదితర మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.

## విజయ దుందుభి మ్రోగించిన విద్యాపీఠ్ విద్యార్థులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 14

సీ.బీ.ఎస్.ఈ బోర్డు విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో నార్కెట్ పల్లికి చెందిన శ్రీ విద్యాపీఠ్ సీ.బీ.ఎస్.ఈ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణతతో విజయ ఢంకా మోగించినది. 500 మార్కులకు గాను 486 మార్కులతో ఎస్. శ్రీవల్లి జిల్లాలోనే అత్యుత్తమ స్థానంలో నిలిచింది. పాఠశాలకు చెందిన వి. భరత్ సాయి 478, కే. అశ్విన్ రెడ్డి 470, కే.రేణు యశోధన్ రెడ్డి 470, వి. సాతేంద్ర 469 మార్కులతో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. 92 శాతానికి పైగా మార్కులతో పదిమంది విద్యార్థులు తమ సత్తాను కనబరిచి విజయ భేరి మోగించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పాఠశాల కామినేని యాజమాన్యం ప్రిన్సిపల్ సుస్మిత అభినందించారు.ఈ

## నాయకుల రాకతో సందడిగా మారిన కట్టంగూర్





కట్టంగూర్, మే 14, ప్రభాతవార్త

కట్టంగూర్ మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్ ల కుమార్తె నవ్య నవీన్ కుమార్ ల వివాహం బుధవారం మండల కేంద్రంలోని బి.ఎన్.గౌడ్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈవివాహ వేడుకకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్, మాజీ జెడ్పిటిసిలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, తరాల బలరామ్, మాజీ ఎంపీపీ కొండా లింగస్వామి, పెద్ది సుక్కయ్య గౌడ్, ముషం రవికుమార్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, పిఏసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, సైదిరెడ్డి, ఉట్కూరు ఏడుకొండలు, పెద్ది బాల నరసింహా గౌడ్ లతోపాటు జిల్లా, నియోజకవర్గానికి చెందిన పలు పార్టీల నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతిని ధులు, పలువురు అధికారులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాగా కట్టంగూరు మండల కేంద్రానికి పలువురు నేతలు హాజరు కావడంతో నాయకులు కార్యకర్తలతో కలిమేర రోడ్డు సందడిగా మారింది.

## కూలిగా మారిన మాజీ పిసిసి విహెచ్

శాలిగౌరారం ప్రభాత వార్త మే 14



నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్మిస్తున్న 1948 స్వాతంత్ర్య విద్యార్థి ఉద్యమకారుల జ్ఞాప కార్థంగా స్మారక స్థూప నిర్మాణానికి మాజీ ఎంపీ, ఉమ్మడి రాష్ట్ర మాజీ పీసీసీ అధ్యక్షుడు వి.హనుమంతరావు కూలీగా మారి కంకర సిమెంట్ ను నెత్తిపై మోస్తూ ,కూలీలతో కలిసి పని చేశారు1947లో భారతదేశానికి స్వాతంత్ర వచ్చిన అనంతరం తెలంగాణ నైజం పరిపాలన లో ఉండేది. ఈ తెలంగాణ కు స్వాతంత్ర్య రాకపోవడం వలన నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో 1948 ఆగస్టు 15 రోజున తొమ్మిదవ, పదవ తరగతులకు చెందిన పది మంది విద్యార్థులు జాతీయ జెండాను ఎగరవేసిన కారణంగా అప్పటి నిజాం నవాబ్ ప్రైవేట్ సైన్యమైన రజాకారులు జెండా ఎగరవేసిన వారిని ప్రభుత్వ పాఠశాలలో కాల్చి చంపారని అన్నారు. వారి జ్ఞాపకార్థం వి. హనుమంతరావు ఈ చరిత్రను తెలుసుకుని వారి స్మారకార్థం స్థూపాన్ని నిర్మించాలని ,మూడు సంవత్సరాలుగా ఆగస్టు 15వ తేదీన వల్లాల ప్రభుత్వ పాఠశాలకు వచ్చి వారికి నివాళులు అర్పిస్తున్నారు.స్మారక స్థూపాన్ని నిర్మించి రాబోయే తరాలకు వారి త్యాగాన్ని తెలియజేసేలా చేస్తానని తన స్వంత డబ్బులతో స్థూపాన్ని నిర్మించడానికి పూనుకున్నారు. 1948 లో చనిపోయిన స్వాతంత్ర్య విద్యార్థి అమరవీరుల స్మారక స్థూపా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులను పరిశీలించి, ఇసుక కంకర సిమెంట్ తో బెడ్ వేయించడం జరిగింది. వి. హనుమంతరావు కంకర,సిమెంట్, ఇసుక తట్టలో వేసుకుని కూలీగా పని చేశారు. విద్యార్థి స్వాతంత్ర్య సమరయోధుల స్తూపంలో తాను కూలీగా పని చేసినందుకు గర్వంగా ఉందని హనుమంతరావు అన్నారు . ఈ స్మారక స్తూపం ప్రారంభోత్సవం ఈ ఏడాది ఆగస్టు 15న ముఖ్యమంత్రి , మంత్రులు పాల్గొని ప్రారంభిస్తారని హనుమంతరావు తెలిపారు. ..ఈ కార్యక్రమంలో అల్ ఇండియా కాంగ్రెస్ నాయకులు ఎంఏ బాసిత్ ,పీసీసీ నాయకులు శ్రీకాంత్ గౌడ్ , వల్లాల మాజీ సర్పంచ్ ఇంతియాజ్ ,బైరవునిబండ మాజీ సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి గారు( జిల్లా కాంగ్రెస్ నాయకులు) తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం ప్రగతికి అడ్డు కాదని నిరూపించిన బాలిక

ప్రభాత వార్త కేతేపల్లి మే 14



కేతపల్లి మండలానికి చెందిన నిరుపేద విద్యార్థిని, అక్కినపల్లి సిరిచందన తండ్రి బ్రహ్మ చారి, ఈ విద్యార్థిని తండ్రి గత రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యం తో చనిపోగా అన్ని తానై వారి తల్లి అజిత కుట్టు మిషన్ కుడుతూ జీవనం సాగిస్తున్నారు, వీరికి ఉండడానికి ఇల్లు తప్ప మరేది లేదు, నాన్న లేడనే మనో ధైర్యం కోల్పోకుండా కష్టపడి ప్రభుత్వ విద్యాసంస్థలో చదివి జిల్లా టాపర్, 573 మార్కులు గా నిలిచిన పేదింటి ఆణిముత్యాన్ని ఈ రోజు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బట్టలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.

## నూతన గృహప్రవేశానికి హాజరైన వేముల



ప్రభాతవార్త కేతేపల్లి మే 14

కేతేపల్లి మండలం కొర్లపాడు గ్రామానికి చెందిన నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే దంపతులు గృహప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం వారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు దంపతులు , కొర్లపహాడ్ గ్రామానికి చెందిన ఎడ్ల సైదులు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కంపసాటిశ్రీను, బొజ్జ సుందర్, ఎడ్ల రమేష్, మట్టి సల్మాన్, నకిరేకల్ మండల పార్టీ అధ్యక్షులు ఏసు పాదం, శ్రీనివాస్ రెడ్డి,వార్డ్ కౌన్సిలర్లు ,మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు నాయకులు తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి



.. ప్రభాతవార్త కేతేపల్లి మే 14

మండల పరిధిలోని ఆదీకృత విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లకు ప్రస్తుతం వానాకాలం 2025 సమీపిస్తున్నందున సన్నాహక సమావేశం నిర్వహించటం జరిగినది, ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఇంచార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎండి జానిమియాపాల్గొని, డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ అందరు డీలర్స్ కూడా రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు మరియు పురుగుమందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు, రైతులకు కావలసిన, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఎమ్మార్పీ ధరకే అమ్మాలని ఆదేశించారు, విత్తనాలు ఎరువులకు సంబంధించిన బిల్స్, స్టాక్ రిజిస్టర్స్ తప్పనిసరిగా రోజువారీ అప్డేట్ చేయాలనీ ఆదేశించారు, రైతులకు ఎరువులను తప్పనిసరిగా ఈపిఓఎస్ ద్వారానే అమ్మాలని ఆదేశించటం జరిగింది, ఎరువుల వాస్తవ నిల్వలకు ఈ పిఓఎస్ మెషిన్ నిల్వలకు ఎలాంటి తేడా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించటం జరిగింది, రైతు సోదరులు కూడా అనుమతి ఉన్న విత్తనాల దుకాణాలలోనే కొనుగోలు చేయాలనీ తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు, డీలర్స్ నకిలీ విత్తనాలు అమ్మరాదని ఒకవేళ ఎవరైనా అలాంటి కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించటం జరిగింది, కార్యక్రమంలోఎంఏ ఓ పురుషోత్తం, ఏఈఓ నాగరాజు, డీలర్స్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు



ప్రభాతవార్త నకిరేకల్ మే 14

నకిరేకల్ మండలంలోని నెల్లిబండ గ్రామంలో అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, అనంతరం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు, అనంతరం ఆవనగంటి రాజు అనారోగ్యంతో మృతి చెందాడు, వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, నకిరేకల్ ఎమ్మార్వో జమీరుద్దీన్, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, పూజర్ల శంబయ్య, నకిరేకల్ మండల పార్టీ అధ్యక్షుడు ఏసు పాదం, వార్డుకౌన్సిలర్లు,నాయకులు, తదితరులు ,పాల్గొన్నారు




## దైవ చింతనతో మానసిక ప్రశాంత



చిట్యాల రూరల్, మే 14, ప్రభాతవార్త

:దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని మొర్సుగూడెంలో బుధవారం శ్రీశ్రీశ్రీ వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు వైభవంగా జరిపించారు. ఎమ్మెల్యే వేముల పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం దాతలు పిశాటి సత్తిరెడ్డి, పిశాటి మహేందర్ రెడ్డి, పొలిమెర ముత్తి దాసు, ఊషయ్య దాసు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్షీ ్మనరసింహ, నాయకులు ఆవుల సుందర్ యాదవ్, బీరం రత్నారెడ్డి, మెట్టు వెంకటేశం, నందిపాటి అశోక్, మెట్టు నరసింహ, గురిజ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల రూరల్, మే 14, ప్రభాతవార్త :

బీజేపీ చిట్యాల మండల నూతన కార్యవర్గంను ఆపార్టీ మండల అధ్యక్షుడు పీక వెంకన్న బుధవారం ప్రకటించారు. మండల ఉపాధ్యకులుగా గుంటోజు నాగచారి (పెద్దకాపర్తి), ఉయ్యాల లింగస్వామి (ఉరుమడ్ల), గడిగల కోటేష్ (ఎలికట్టె), నర్రా మాధవి (వట్టిమర్తి), ప్రధాన కార్యదర్శులుగా గరిషే నరేష్ (గుండ్రాంపల్లి), పున్న విష్ణు (పెద్దకాపర్తి), కార్యదర్శులుగా బంగ రాజేందర్ (సుంకెనపల్లి), ఆకుల వెంకన్న (చిన్నకాపర్తి), కొర్రబోయిన హేమలత (ఉరుమడ్ల), వరికుప్పల నర్సింహ (నేరడ), కోశాధికారిగా సిద్దగోని అశోక్ (వెంబాయి)లు ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు.

## పేదల పక్షాన పోరాటాలు



చిట్యాల రూరల్, మే 14, ప్రభాతవార్త

:పేద ప్రజల పక్షాన సీపీఐ పార్టీ నిరంతర పోరాటాలను కొనసాగిస్తుందని ఆపార్టీ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో బుధవారం జరిగిన ఆపార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఐ పార్టీ వందేళ్ళ చరిత్ర కల్గి ఉందన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలతో కలిసి నిరంతర పోరాటాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ నెల 16వ తేదిన గుండ్రాంపల్లి గ్రామంలో నిర్వహించనున్న సీపీఐ పార్టీ మండల మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆ పార్టీ గ్రామశాఖ నాయకులు సీమ అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె సైదులుగౌడ్, మండల కార్యదర్శి అక్బర్, గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, సహాయ కార్యదర్శి కేతరాజు అంజయ్య నాయకులు బొడిగె బక్కశెట్టి, జిల్లా యాదయ్య, గోపగోని శేఖర్, జిల్లా లింగస్వామి, పానుగుళ్ల శివ, నమ్ముల స్వామి, సర్గాల అశోక్, రత్నం లింగస్వామి, రెడపాక రవి, కాసర్ల శంకర్, బొడిగె గోపిచంద్, గరిషె శంకరయ్య, బెదరకోట సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సంస్కృతిని పరిరక్షించుకుందాం

*తిరుమలగిరి సాగర్ ప్రభాత వార్త మే 14:*

గిరిజనుల సంస్కృతిని ప్రతి ఒక్కరూ పరిరక్షి ంచుకోవాలని బుడియా బాపు పితాధిపతి, తిరుమలగిరి సాగర్ మండల మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్ అన్నారుబుధవారం రంగుండ్ల గ్రామంలోని బుడియా బాపు పితాధిపతి భగవాన్ నాయక్ నివాసంలో ఈనెల 24, 25 తేదీలలో నిర్వహించే టిఆర్జిఎస్ రాష్ట్ర శిక్షణ తరగతుల కరపత్రాలను ఆ సంఘం కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంలో భారతదేశ గిరిజనుల సంస్కృతిని గుర్తించి రక్షి ంచేందుకు ప్రత్యేక నిబంధనలు ఉన్నాయని భారత రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ గిరిజనుల సంక్షేమం మరియు మా సంస్కృతి పరిరక్షణ కోసం ప్రత్యేక ఏర్పాటు చేశారని గుర్తు చేశారు గిరిజనులకు ప్రకృతితో వారి అనుబంధం కలలు మరియు నృత్యాలు ప్రత్యేకతలు దుస్తులు ఆభరణాలు రంగుల మాయం పండుగలు వేడుకలు ప్రత్యేకత ఉంటాయని వాటిని ప్రతి గిరిజనులు రక్షి ంచుకోవాలని పిలుపునిచ్చారు ఈనెల 24,25



తేదీలలో హాలియా పట్టణంలో నిర్వహించే రాష్ట్ర శిక్షణ తరగతులలో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారుఈ కార్యక్రమంలో టి ఆర్ జి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ జవహర్ నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ మెగావత్ భాస్కర్ నాయక్, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్సులు రామవత్ లాలూ నాయక్, రమావత్ రమేష్ నాయక్, రంగుండ్ల గ్రామం ఉపసర్పంచ్ ఆంగోత్ బాబురావు నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ అశోక్ నాయక్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ మెగావత్ ముని నాయక్, మంగతా నాయక్, అనుముల మండల అధ్యక్షులు దేవేందర్ నాయక్, పెద్దపురం మండల అధ్యక్షుడు రాత్లా శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు




## ప్రతి బిజెపికార్యకర్త సైనికుడిలా పని చేయాలి

**బిజెపి మండల అధ్యక్షులు వంగూరు రవి**

*మే 14 ప్రభాతవార్త*



తిప్పర్తి ప్రతి బిజెపికార్యకర్త సైని కుడిలా పనిచేయాలని తిప్పర్తి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు వంగూరు రవి అన్నారు తిప్పర్తి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు వచ్చే స్థానిక ఎలక్షన్ల లక్ష ్యంగా పనిచేయాలని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల ముందు తీసుకెళ్లాలని కోరారు అనంతరం తిప్పర్తి మండల కార్యవర్గం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు తిప్పర్తి మండల కార్యవర్గ అన్ని ప్రకటించినట్లు అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని మండలంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు మండల కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు నల్ల పోతు రమేష్. ఉప్పల శోభారాణి. పాప కంటి సతీష్. చింత రెడ్డి సందీప్ రెడ్డి. ప్రధాన కార్యదర్శులు. నకరికంటి మహేష్ . ధర్నా బోయిన గంగాధర్. సుంకరబోయిన యాదగిరి. కార్యదర్శులు జక్కల శంకర్. పల్లపు కళ్యాణ్. మాధవరెడ్డి. దాసరి మోనిక. కోశాధికారి గంటకంపు నాగరాజు. కార్యవర్గ సభ్యులు. నేదునూరి శ్రీనివాస్ బత్తిని మహేష్. సింగం గణేష్. కంచర్ల శ్రీధర్ రెడ్డి. గుండె వాసు నియమించడం జరిగిందని అన్నారు

## విలేజ్ పోలీస్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మే 14*



జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం జరిగేలా గ్రామ పోలీసు అధికారులు పని చేయాలన్నారు జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం నుంచి పోలీసు అధికారులతో నిర్వహించిన జూమ్ మీటింగ్ సమావేశంలో మాట్లాడుతూ గ్రామ పోలీసు అధికారులు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రతి రోజు వారికి కేటాయించిన గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యల పట్ల పై అధికారులకు తెలియజేస్తూ సత్వర పరిష్కార దిశగా కృషి చేయాలనీ అన్నారు.ప్రజలకు మరియు పోలీసులకు మధ్య స్నత్స బంధాలు ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ సాధ్యం అవుతుందని తెలిపారు. ఇందుకుగాను గ్రామాల్లో కి కొత్తగా వచ్చే అనుమానుమనితుల యొక్క సమాచారం ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలతో సంచారాన్ని సేకరించాలని అప్పుడే గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడానికి ఉపయోగపడతాయని అన్నారు. జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు సైబర్ నేరాలు,అక్రమ బెట్టింగ్ ,గేమింగ్ యాప్స్,కలుగు అనర్థాలపై మరియు గ్రామాలలో దొంగతనాలు, జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించడం,రోడ్డు ప్రమాదాలు, యువత చెడు వ్యసనాలు డ్రగ్స్ కి అలవాటు పడకుండా వాటి ద్వారా జరిగే అనర్థాల పై అవగాహన, నేర నియంత్రణ,ఇతర అంశాల మీద అవగాహన కల్పించినందుకు గాను జిల్లా పోలీసు కార్యాలయంలో ఏడుగురు గ్రామ పోలీస్ అధికారులను అభినందించి రివార్డ్ అందజేయడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ

*నిడమనూరు ప్రభాతవార్త*



మే 14 నిడమనూరు మండలంలో ని సోమారి గూడెం గ్రామంలో లబ్ధిదారుడైన నూనె ఎల్లయ్యకు సిఎంఆర్ చెక్కును బుధవారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి వల్లభు రెడ్డి, మేరెడ్డి వెంకట్ బాబు, కొండ శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివ మారయ్య, చరక శ్రీను, బసవప్ప, జైపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్యాన్ని అందించాలి:

హాలియా, ప్రభాతవార్త, మే 14: ప్రైవేట్ హాస్పిటల్లో నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన వైద్య సేవలను అందించాలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీలోని సాగర్ రోడ్డులో తులసి హాస్పిటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాభాపేక్ష కాకుండా పేదవాడి ఆర్థిక స్థితిగతులను పరిగణలోకి తీసుకొని అతి తక్కువ ఖర్చులతో వైద్య సేవలను అందించాలన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్ణాటక లింగారెడ్డి హాస్పిటల్ డాక్టర్ మాలే సంతోష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ మల్లు కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, గౌను రాజా రమేష్ యాదవ్ జలపాటి రాఘవేందర్ హాలియా పట్టణాధ్యక్షులు వెంపటి శ్రీనివాస్ చల్ల మట్టారెడ్డి అల్లి పెద్దిరాజు చెరుపల్లి ముత్యాలు కోన్ రెడ్డికృష్ణారెడ్డి కొక్కు సత్యం పాండు నాయక్ బుచ్చిరెడ్డి భాస్కర్ నాయక్ అనుముల శ్రీనివాస్ రెడ్డి నజీర్ పాంపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నాగం సుధాకర్ రెడ్డి దరఖాస్తు

*నూతనకల్.... మే 14 ప్రభాతవార్త*



..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీపీసీసీ నూతన మండల అధ్యక్షులు నియామకం చేపట్టడ ంతో నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ప్రస్తుత మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి దరఖాస్తును బుధవారం తుంగతుర్తి శాసనస భ్యులు మందుల సామేల్, మహబూబాబాద్ ఎమ్మెల్యే, నూతన కమిటీల ఎంపిక నియోజకవర్గం ఇంచార్జ్, డాక్టర్ మురళి నాయక్, డిసిసి జిల్లా అధ్యక్షులు, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ లకు అందజేశారు. అనంతరం సుధాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పార్టీ పదవులు ఉన్న, లేకున్నా నిత్యం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం పనిచేస్తానని అన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మండలంలో పార్టీ బలోపేతంతో పాటు ప్రతి కార్యకర్తకు అండగా నిలిచానని గుర్తు చేశారు. తుంగతుర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే ఎన్నికల్లో భారీ మెజార్టీతో పాటు, పార్లమెంటు ఎన్నికలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు భారీ మెజార్టీ తీసుకువచ్చేలా ప్రతి ఒక్కరిని సమన్వయం చేస్తూ ముందుకు సాగారని అన్నారు. గత పది సంవత్సరాలుగా పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ పెద్దల సహకారంతో మండలంలో పార్టీని బలోపేతం చేస్తూ వచ్చానని, రానున్న రోజుల్లో కూడా పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చమల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఇలా సహకారంతో తిరిగి మండల అధ్యక్షులుగా తనకే అవకాశం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తిప్పర్తిలో ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాల

*మే 14 ప్రభాతవార్త*



తిప్పర్తి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి ఆదేశానుసారంగా తిప్పర్తి మండల కేంద్రంలోని విద్యార్థి విద్యార్థుల సౌకర్యార్థం కొరకు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో వచ్చేనెల జూన్ 2 నుండి తరగతులు ప్రారంభించడం జరుగుతుందని ప్రిన్సిపల్ దాసరి రాజశేఖర్ అన్నారు ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతి గదులు కన్స్ట్రక్షన్ అవుతున్నందున తాత్కాలికంగా నల్లగొండ రోడ్డు కోపరేటివ్ బ్యాంకు కాంప్లెక్స్ లో తరగతులు నిర్వహించబడతాయని అన్నారు మంత్రి ఆదేశం మేరకు ఈరోజు డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకరి రమేష్ కూరి తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా తీసుకున్న భవనాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా వారు తిప్పర్తి మండలం తో పాటు చుట్టుపక్కల మండలాలు విద్యార్థిని విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు భవిష్యత్తుకు బాటలు వేశారని పేద విద్యార్థులకు సేవ చేయడమే లక్ష ్యంగా ముందుంటుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య మాజీ ఎంపీటీసీ కిన్నెర అంజయ్య. మాజీ కో ఆప్షన్ నెంబర్ రహీం తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మోతె మే 14 ప్రభాతవార్త*

మండలంలోని ఊర్లుగొండ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ట్రాన్స్ కో ఏఈ శాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఆమె కోరారు.

# రాజీవ్ యువ వికాసం పథకం కు సిబిల్ స్కోర్ తో సంబంధం లేదు

## అర్హులందరికీ రాజీవ్ యువవికాసం

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త*: నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికకు సిబిల్ స్కోర్ ఉండాలని సోషల్ మీడియా మీడియాలో వస్తున్న ప్రచారంలో నిజం లేదని టిపిసిసి జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జు నరావు లు అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగు లకు వరంగా రాజీవ్ యువ వికాసం పథకం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో



అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం మే 15 నాటికి జిల్లా సెలక్షన్ కమిటీ పరిశీలన చేసి మే 28 నాటికి అర్హుల ఎంపిక జరుగుతుం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి నియోజక వర్గాల వారిగా లబ్ధిదారులకు రుణం అందించడం జరుగుతుందన్నారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు ప్రభు త్వ ఉద్యోగ అవకాశాలు రానీ నిరు ద్యోగుల కోసమే దేశంలో ఎక్కడ లేని విధంగా 9వేల కోట్ల రూపాయ లతో నిరుద్యోగ యువత స్వయంశక్తి తో ఎదిగేలా రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయడం జరుగుతుం దన్నారు. యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు అమలు చేస్తున్న ఈ పథకం లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ ఉండాలని చెప్తున్న మాటలు, ప్రచారా లు ప్రజలు లబ్ధిదారులు నమ్మవద్దని అన్నారు. గత నాలుగేళ్లగా ఎస్సీ, ఎస్ టి, బి సి, మైనార్టీ ఇతర కార్పొ రేషన్ల లోన్లు పొందిన వారికి కాకుండా ఇంతవరకు ఏ రుణం పొందని అర్హుల కే ఇవ్వాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మెట సుబ్బరాజు, ఎడవల్లి వీర బాబు, పాశం రామ రాజు, చిన్నం శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

## మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

*డిండి, మే 14, ప్రభాతవార్త*

ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం డిండి మండలం టీ.గౌరారం, తవక్లపూర్, డిండి, గొనబోయి నపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారన్నారు. లారీల కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. అందాలపోటీలపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి రైతుల ధాన్యం కొనుగోలుపై లేదని ఆయన అన్నారు. గన్ని బ్యాగులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదన్నారు. కేసీఆర్ ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు అని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 3 కేజీల వడ్లు కట్ చేస్తున్నారు అని వెంటనే ఆపాలని కోరారు. జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రద్ధ తీసుకొని ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుంది అని అన్నారు. పాలన చేతకాకుంటే రేవంత్ రెడ్డి దిగిపోవాలి అని కోరారు. మంత్రులు గాలిమోటర్ల ప్రయాణాలు తప్ప ఏం లేదు అని ఆయన అన్నారు. తక్షణమే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, పిఎసిఎస్ ఛైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీపీ సలహాదారుడు మాధవరం జనార్దన్ రావు, బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గిరమోని శ్రీను, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ శీమర్ల మల్లయ్య, గొడుగు వెంకటయ్య, రాఘవాచారి, పెద్దులు, రమావత్ వెంకట్రామ్, రవీందర్ రావు, తండు చంద్రయ్య, బొడ్డపల్లి జయంత్, కృష్ణయ్య, తిరుపతయ్య, తండు శ్రీను, వెంగల్ రావు, గదర్ శ్రీను, గుర్రం సురేష్, రషీద్, బాసిత్ వినోద్ నార్య నాయక్, తదితరులు ఉన్నారు.

# సీజ్ చేసిన 540 బస్తాల ధాన్యం రైస్ మిల్ కు తరలింపు

## ఏఈఓ సస్పెండ్,

*రాజాపేట, మే 14 ప్రభాతవార్త*

రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రం లో జరిగిన సంఘటనపై మంగళవారం ఏఈఓ సస్పెండ్, పిఎసిఎస్ సెంటర్ ఇన్చార్జి ని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాసులు, తాసిల్దార్ ఇంద్రాకర్ అనిత, ఎమ్మార్ఐ రమేష్, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, పోలీసులు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. 9 కుప్పలను కాంటావేగా 540 బస్తాలు కాగా అట్టి 216 క్వింటాల ధాన్యాన్ని రాజపేటలోని మణికంఠ



పారా బాయిల్డ్ రైస్ మిల్కు ప్రత్యేక లారీలో ట్రక్ షీట్ ఏర్పాటుచేసి తరలించారు. తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత రెవెన్యూ బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పూర్తి వివరాలను ఆర్డీఓకు నివేదిక సమర్పించారు. కాగా ముగ్గురు వ్యాపారస్తులకు సంబంధించిన పది ధాన్యం రాశులు ఉన్నట్లు అధికారులు చెప్పగా ఆ విషయంలో అనేక పొరపాట్లు ఉన్నాయని గ్రామస్తులు రైతులు చెబుతున్నారు. మహిళా వ్యాపారి వుండంటూ గిట్టని వారు తప్పుడు రిపోర్ట్ ఇచ్చారని వారు చెప్పారు. వృత్తిని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎంతో చక్కగా నిర్వర్తిస్తున్న ఏఈఓ ప్రణీత పై సస్పెన్షన్ వేటు అమానుషమని అధిక సంఖ్యలో రైతులు ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ధాన్యం రాశుల వివరాలను బయటపెట్టి పక్కకు పెట్టిన ఏఈఓ పై చర్యలు నిజాయితీ ఉద్యోగులను ఆశ్చర్యానికి గురి చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ఏఈఓ పై సస్పెన్షన్ వేటు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# న్యూ సితార ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

*కొండమల్లేపల్లి,14మే,ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని దోనియాల ఎక్స్ రోడ్డువద్ద ఏర్పాటు చేసిన న్యూ సితార ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ రెస్టారెంట్ను ప్రారంభించి,హోటల్ యజమాని యేకుల అంబేద్కర్,వారి కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాంతీయ అభివృద్ధిలో ఇలాంటి ప్రైవేట్ సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.గ్రామీణ ప్రజలకు శుభ్రమైన,నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్న ధృక్పథంతో ఏర్పాటు చేసిన ఈ రెస్టారెంట్ అభినందనీయమైన దన్నారు.అదేవిధంగా రెస్టారెంట్లోని వంటకాలను తిని చాలా అద్భుతంగా ఉన్నాయని కితాబిచ్చారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ఖాన్, పిఏసిఎస్ ఛైర్మన్ డా.వేణుధర్రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమన్రెడ్డి,మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్పార్టీ నాయకులు యేకుల రాజారావు,యేకుల సురేష్,మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్,మాజీ సింగిల్విండో వైస్చైర్మన్ నీలం శ్రీనివాస్యాదవ్,నాయకులు గంధం సురేష్, జగదీష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్యానాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు మేడ సైదులు, బాలకృష్ణ, నాగరాజు, పాల్గొన్నారు. కార్యక్రమానికి అనేకమంది ప్రజా ప్రతినిధులు,మాజీ జెడ్పిటిసిలు,ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు,కోఆప్షన్ సభ్యులు,ఎన్ఎస్యుఐ నాయకులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు హాజరై హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఈ న్యూ సితారా ఫ్యామిలీ రెస్టారెంట్ స్థానికులకు మంచి ఆహారం,ఆతిథ్యం అందిస్తూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా చేయాలి



*మేళ్లచెరువు మే 14 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురం గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణములను ఏఈ వినయ్కుమార్, కార్యదర్శి దొంతగాని శ్యాంకుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రామాపురంలో 191 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, నేటి వరకు 14 ఇండ్ల నిర్మాణం బేస్మట్టం స్థాయిలో ఉన్నదని, మిగతా వారంతా ఇంటి నిర్మాణములను వేగవంతంగా ప్రారంభించాలని కోరారు. మండలంలో ప్రప్రథమంగా, తొలిసారిగా రామాపురంలోని ఒక లబ్ధిదారున కు రూ.1 లక్ష తన బ్యాంక్ ఖాతాలో జమ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణముల కమిటి సభ్యులు,గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణను పరామర్శించిన డాక్టర్ ప్రసన్న రాజ్



*కట్టంగూర్, మే 14, ప్రభాతవార్త*

మండలంలోని ముత్యాలమ్మ గూడెం గ్రామానికి చెందిన దుగినవెల్లి మాజీ ఎంపీటీసీ మల్లెబోయిన శ్రీలత గారి భర్త కృష్ణకు ఇటీవల గుండెకు స్టన్స్ వేయించుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కృష్ణ యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రమేష్, గుండాల మల్లేష్ గౌడ్, కట్ట శంకర్, కాడింగు అశోక్, మల్లెబోయిన సాయి, మల్లెబోయిన నాగరాజు, నిమ్మనగోటి శివ,తండు సోములు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం పై ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలి

*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 14*



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పై ప్రభుత్వం చూపుతున్న వివక్షను తక్షణమే నివారించాలని విద్యార్థి సంఘం నాయకుడు వాడపల్లి నవీన్ డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయంలో నూతనంగా న్యాయ (లా) కళాశాల మంజూరు చేయాలని గత రెండు సంవత్సరాలుగా వినతిపత్రాలు అందజేస్తూ, ఆందోళనలు చేస్తూ వస్తున్నా విద్యార్థి సంఘాల కోరికలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఖండనీయమని అన్నారు. హైదరాబాద్ వరకు వెళ్లి న్యాయ విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నెలకొన్న నేపథ్యంలో, జిల్లా మంత్రి చొరవ చూపి, విశ్వవిద్యాలయ పరిపాలన అధికారులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విద్యార్థుల శ్రేయస్సు కోసం న్యాయ కోర్సు మంజూరు తక్షణమే జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. తాజాగా తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు, శాతవాహన విశ్వవిద్యాలయాలకు న్యాయ కళాశాలలు, బీటెక్ మరియు ఇతర కోర్సులను మంజూరు చేయడమే కాక, వాటికి బడ్జెట్ను కూడా విడుదల చేసిన తీరును ఉదహరిస్తూ, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంపై సవతి తల్లి ప్రేమ చూపడాన్ని విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ వివక్ష కొనసాగితే, మరింత ఉధృతంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడమే మిగిలిన మార్గమని స్పష్టం చేస్తూ, ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఉచిత వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### -పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి

*మిర్యాలగూడ, మే 14 ప్రభాతవార్త*



క్రీడాకారులు ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్‌అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బిఎల్‌ఆర్ బ్రదర్స్, ఎన్‌విఆర్‌యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ ఉచిత సమ్మర్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం కబడ్డీ, వాలీబాల్‌క్రీడాకారులకు పండ్లు, పోషకహారాలు ప్రతి రోజు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ రవినాయక్, పిడి కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, సేవాదళ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అడోతు అశోక్, కోచ్‌లు నాగరాజు, అశోక్, రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహిత కొర్ర కృష్ణకాంత్‌నాయక్, వెంకన్న, జగన్‌నాయక్, రాజు, జోహర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

### ఎఇ అమర్‌సింగ్‌నాయక్

*మిర్యాలగూడ, మే 14 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రిపాలెం సబ్ స్టేషన్ పరిధిలో వెంకటాద్రిపాలెం, ఇండస్ట్రీయల్ ఏరియా,శ్రీనివాస్‌నగర్, దుబ్బతండా, తుంగపాడ్, నల్లగట్టుతండా, లావుడితండా,సామ్యానాయితండా,టీక్యాతండా, కేశవానగర్‌కాలనీకొత్తూరు, భాగ్యగోపసముద్రంతండా తదితర గ్రామాల్లో ఈనెల 15న విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం7గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మిర్యాలగూడ రూరల్ ఏఇ బి.అమర్‌సింగ్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిపాడ్ సబ్‌స్టేషన్‌కు వచ్చే 33కేవి లైన్‌లో ఉన్న చెట్లను తొలగించేందుకు సబ్‌స్టేషన్‌పరిధిలో ఉన్న నందిపాడ్, ఐలాపురం, చిల్లాపురం, ట్యాంక్‌తండా, కొక్యతండా, మైసమ్మతండా తదితర గ్రామాలకు ఉదయం7గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అయా గ్రామాల గృహ, వాణిజ్య, వ్యవసాయ, పరిశ్రమల వినియోగదారులు విద్యుత్‌శాఖ వారికి సహకరించాలని కోరారు.



## పోరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శ

*మాడుగులపల్లి, మే 14(ప్రభాత ప్రభాతవార్త*



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తి గత సహాయకులు, మండలంలోని పోరెడ్డి గూడెం గ్రామానికి చెందిన,పోరెడ్డి వెంకట్ రెడ్డి మాతృమూర్తి పోరెడ్డి రంగమ్మ ఇటీవల పరమపదించగా,విషయం తెలిసిన, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి, బుధవారం నాడు పోరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ్, తహసీల్దార్ సురేష్ కుమార్ తదితరులున్నారు.

# సిఎల్ పి మాజీ నేత జానారెడ్డి ప్రత్యేక పూజలు

*త్రిపురారం. ప్రభాతవార్త:*



మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి దేవత మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదశ్రీ ఆ య్యాల ఫణికుమారాచార్యులు ఆయనకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అంతకుముందు ఆయనను భాజ భజంత్రీలు, మంగళ వాయిద్యాలతో ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించి ఆలయ ప్రాశిష్టతను తెలియజేసి ఆయనకు దేవాలయ జ్ఞాపకను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతతో కూడిన భక్తి భావంతో మెలగాలన్నారు. పురాతనమైన ఈ దేవాలయ ప్రాశిష్టతను కాపాడేందుకు, ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

### -మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి

*మిర్యాలగూడ, మే 14 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిదని దామరచర్ల మండలం దిలావర్‌పూర్ మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి అన్నారు. దామరచర్ల మండలం దిలావర్‌పూర్‌లో గతంలో ప్రమాదానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన బుర్రి అంజయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన రూ. 25వేలచెక్కును ఆయన కుమారుడు మధుయాదవ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సహకారంతో పేదలకు అన్ని విధాల అండగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జుల వెంకట్‌రెడ్డి, మోర్తాల గుర్వారెడ్డి, కుందూరు కృష్ణారెడ్డి,వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, గంధం సైదులుయాదవ్, శ్రీనివాస్‌చారి, వగడాల శేఖర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, గుండెబోయిన సాయికుమార్‌యాదవ్‌తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలోకష్టపడ్డ వారికి పదవులు

### ఎమ్మెల్యే మందుల సామేలు

*మద్దిరాల/ మే 14: ప్రభాత వార్త*



:కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి కష్టపడ్డ నాయకులకు గుర్తింపు పదవులు వస్తాయని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసి అన్ని గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంక్షేమ సంఘం సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలా మల్లు యాదవ్ మార్తా కృష్ణమూర్తివచ్చిపాల వెంకన్న యాదవ్ రమేష్ యాదవ్ తాళ్లపల్లి సురేష్ బార్పటి ఉపేందర్ నల మాస ఉపేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సమ్మెను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ. మే 14(ప్రభాతవార్త*

వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి. హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి కోరారు. బుధవారం రైస్ మిల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాల రాసేందుకు కేంద్ర ప్రభుత్వం పాత కార్మిక చట్టాలను రద్దు చేస్తుందని విమర్శించారు. కొత్త చట్టాల ద్వారా కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తీప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు 20న సమ్మెలో భాగంగా సుందరయ్య పార్క్ నుండి రాజీవ్ చౌక్ వరకు కార్మికుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుణగంటి రామచంద్ర. హమాలీ వర్కర్ల పాల్గొన్నారు.



# ధాన్యం "అధిక "దోపిడిని సహించే ప్రసక్తే లేదు

*మిర్యాలగూడ,14మే,(ప్రభాతవార్త:*

రైతులనుండి అధిక ధాన్యం సేకరించి దోపిడి ఆలోచనకు పిపిసి సెంటర్‌లు,రైస్ మిల్లర్లు స్వస్తి పలకాలని పౌరసరఫరాలశాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటి తహసీల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.వడ్ల కొనుగోలు కేంద్రాలనుంచి నిర్ణీత మొత్తంకన్నా అధిక పరిమాణంతో ఉన్న సంచులు కొన్ని రైస్ మిల్లులకు వెళుతున్న క్రమంలో ఫిర్యాదులు వస్తున్నాయని రఘునందన్ అన్నారు. కాంటా ఎక్కువ వేసి తీసుకువస్తే ధాన్యం దిగుమతి చేసుకుంటామని కొందరు రైస్‌మిల్లర్లు పట్టుపడుతున్నారన్న సమాచారం తనకు ఉందన్నారు.అలాగే వడ్లు కొనుగోలు కేంద్రాల నుంచిసైతం ధాన్యం నిర్ణీత తేమశాతం కంటే తక్కువ ఉండటం,తాలు చెత్త వంటివి ఉండటంవల్ల కొన్ని సందర్భాల్లో రైస్ మిల్లుల వద్ద సకాలంలో దిగుమతి కాకపోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.రైతులవద్దనుంచి నిర్ణీత నాణ్యతతో కూడిన వడ్లనుమాత్రమే మిల్లుకు పంపాలని రఘునందన్ సూచించారు.

# వ్యవసాయ అధికారుల ఫోన్ నెంబర్లు మార్పు

### మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్

*మిర్యాలగూడ. మే14(ప్రభాతవార్త*

డివిజన్ పరిధిలోని సహాయ వ్యవసాయ సంచాలకులు , మండల వ్యవసాయ అధికారుల ఫోన్ నెంబర్లు మారినట్లు మండల వ్యవసాయ అధికారి దీరావత్ సైదా నాయక్ బుధవారం తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచనలు , సలహాల కోరకు ఈ నెంబర్లను సంప్రదించాలని కోరారు. సహా వ్యవసాయ సంచాలకులు రెగ్యులర్ మిర్యాలగూడ 8977751 358,మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి 89 77 751368,అడవిదేవులపల్లి వ్యవసాయ అధికారి 8977751360, దామరచర్ల మండల వ్యవసాయ అధికారి 8977751366,మాడ్గుల పల్లి మండల వ్యవసాయ అధికారి 8977751367,వేములపల్లి మండల వ్యవసాయ అధికారి 8977751369 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



హుజూర్‌నగర్‌టౌన్ మే 14 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని 5వ వార్డుకు చెందిన దాసరి యాదగిరికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ.60 వేలు మంజూరు కాగా ఆ చెక్కును లబ్ధిదారుని కుమారుడు జానకిరాములుకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మ ల్లికార్జున్‌రావు మాట్లాడుతూ సిఎం సహాయనిధి నిరుపేదల పాలిట ఆర్థిక వరంగా మారిందని, ఎన్నో కుటుంబాలు సిఎం సహాయనిధి వల్ల లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటి సభ్యులు లచ్చుమళ్ల నాగేశ్వర్‌రావు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొత్తూరు క్రాంతికుమార్‌లు ఉన్నారు.



## 20న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ మే 14 ప్రభాతవార్త

మే 20న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. బుధ వారం పట్టణంలోని సుందరయ్యనగర్‌లో స్థానిక మహిళ కూలీలతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంకార్మిక వ్యతిరేక నిర్ణయాలతో వారి కుటుంబాలను వీధులపాలు చేస్తుందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్‌లను అమల్లోకి తీసుకు రావడానికి కృషి చేస్తుందన్నారు. అనేక చోట్ల వలస కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని అన్నారు. 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తమ వ్యతిరేకతను ముక్తకంఠంతో తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకాయల శ్రీను,ఇంటి తిరపయ్య,పిట్టల శ్రీను,చింతల వెంకటమ్మ,మోదాల



గోపమ్మ,సైదమ్మ,పద్మ,ఈశ్వరమ్మ,సైదమ్మ తదితరులుపాల్గొన్నారు.

## లారీ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

హుజూర్ నగర్ టౌన్, మే 14, ప్రభాతవార్త :

హుజూర్నగర్ పట్టణంలోని ప్రధాన రహదారులతోపాటు మిర్యాలగూడ రోడ్డు చౌరస్తా వద్ద లారీ, కారు, ఆటో డ్రైవర్ల కు బుధవారం హుజూర్ నగర్ ఎస్సై జి ముత్తయ్య సిబ్బందితో కలిసి డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జి ముత్తయ్య మాట్లాడుతూ సిఐజి చరమందరాజు ఆదేశాల ప్రకారం వాహనదారులకు, భారీ, ఇతర వాహనాల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం తోపాటు రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహి చామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని ట్రాఫిక్ నిబంధనలు పాటించా లని, ప్రజల ప్రాణాలు డ్రైవర్ల చేతుల్లో ఉంటాయని విషయం మరిచి పోవద్దని ఈ సంద ర్భంగా వారికి తెలియజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా

## 20న కార్మిక సంఘాల సమ్మెకు సంపూర్ణ మద్దతు

నేరేడుచర్ల మే 14 ప్రభాతవార్త

ఈనెల 20న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సంఘాల సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు బుధవారం తెలిపారు, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి యాజమాన్యాలకు అనుకూలంగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ మే 20వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ప్రజలను కార్మికులను బానిసత్వంలోకి తీసుకెళ్లే పద్ధతులు రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదని ప్రస్తుతం కార్మిక చట్టాలను మార్చే ప్రయత్నం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను పెంచి పోషిస్తుందని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు ఈనెల 20వ తేదీన సార్వత్రిక సమ్మెచేయాలని ఈ సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా తన సంపూర్ణ మద్దతు ప్రకటించినది తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం కూడా ఈనెల 20వ జరిపే సమ్మెకు సిద్ధం కావాలనికోరారు

## ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి



హుజూర్ నగర్ టౌన్, మే 14, ప్రభాతవార్త :

రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని హుజూర్ నగర్ తహసిల్దార్ మండడి నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహించిన వివిధ రాజకీయ పార్టీల అఖిలపక్ష సమావే శంలో ఆయన మాట్లాడుతూ ఎన్నిక ల కమిషన్ నూతనంగా తెస్తున్న ఎన్నికల నియమావళిని ప్రతి రాజకీయ పార్టీ అనుసరించి స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలని ఆయన తెలిపారు. నూతన ఓటర్ల నమోదు, ఓటరు జాబితా సవరణల విషయం లో బూత్ లెవెల్ అధికారులకు సహకరిం చాలని కోరారు. రాజకీయ పార్టీల నేతలు నూతనంగా రూపొందించిన ఓటరు లిస్టులను పరిశీలించి ఏమైనా అభ్యం తరాలు ఉంటే సంబంధిత అధికారు లకు తెలియజేయాలన్నారు. ఈ సంద ర్భంగా పలు పార్టీల నాయ కులు ఎన్నికల సమయంలో ఓటరు జాబితా లో ఒక వార్డు నుంచి ఇంకొక వార్డుకు ఓట్లను అధికారులు ఇష్టం వచ్చినట్లుగా మార్పులు చేయకుండా నివాస గృహాల ఆధారంగా ఓటరు జాబితా ఉండేలా చర్యలు తీసుకోవా లని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, ఈడుపు గంటి సుబ్బారావు, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంక టేశ్వర్లు, సిపిఎం నాయకులు రేపాకుల మురళి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ములక లపల్లి రాంబాబు, టిడిపి నాయకులు కొమ్మ గాని వెంకటే శ్వర్లు, బీఎస్పీ పార్టీ నాయకులు కొండమీది నరసింహారావు తో పాటు ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా అరిబండి జన్మదిన వేడుకలు



నేరేడుచర్ల మే 14 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు జన్మదిన వేడుకలను బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేశారుఈ కార్యక్రమం లో హుజూర్ నగర్ నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిఎల్లబోయినలింగయ్య, మాజీ సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంజమూరి రాములు, జెట్టి వెంకన్న, మర్రు శ్రీనివాసరావు, సుదర్శన్, ఇంజమూరు రాజేష్, పోకబత్తిన రాజేష్, భరత్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




## శ్రీగణపతిస్వామివారికి ఘనంగా అర్చనలు, అభిషేకములు

మేళ్లచెరువు మే 14 ప్రభాతవార్త



స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో బుధవారం సందర్భంగా గణపతి హోమములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, కీర్తనలు, గు డి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తి,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్య అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నర్సరీలను, మొక్కలను శ్రద్ధగా పెంచాలి

మేళ్లచెరువు మే 14 ప్రభాతవార్త



మండలంలోని కంది బండ గ్రామంలో బుధ వారం నర్సరీలను, వన మహోత్సవ మొక్క లను, పల్లె ప్రకృతి వనములను, ఉపాధి హామీ పనులను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ నర్సరీలను, వనమహోత్సవంలో నాటిన మొక్కలను, పల్లె ప్రకృతివనంలో గల చెట్లను ప్రత్యేకశ్రద్ధతో పెంచాలని కోరారు. ఈ కార్య క్రమాలలో కార్యదర్శి షేక్ రషీద్,గ్రామపంచాయితీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి విద్యను బోధిస్తున్నాం




మేళ్లచెరువు మే 14 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సారధ్యంలో పురవీధులలో బడిబాట కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధా నోపాధ్యాయులు భూక్య రాములునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులచే విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి డిజిటల్ క్లాసులు, ఇంగ్లీష్ మీడియం, నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని, ఉచితంగా మధ్యాహ్న భోజనం, మినరల్ వాటర్, పాఠ్య పుస్తకాలు, నోట్ పు స్తకాలు, డ్రెస్ కోడ్ దుస్తులు అందజేస్తున్నామని, విశాలమైన తరగతి గదులు, క్రీడా ప్రాంగణం, క్రీడల సామాగ్రి అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని, 1వ తరగతి ను ంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో 1 రూపాయి కూడా ఖర్చు లేకుండా విద్యార్థులకు మంచి విద్యాబోధన అందజేస్తున్నామని అన్నారు. తల్లిదండ్రులం తా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న అనేక రాయితీలు, సౌకర్యాలు ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో గంధం రంగారావు,కొట్టె రవీందర్‌రావు,పిన్ని మధు,బొగ్గారపు మదన్‌మోహనగుప్త,అర్వపల్లి హనుమంతరావు,ఉయ్యాల నాగేశ్వర్‌రావు,చంద్రశేఖరరావు,ఉపేందర్,శ్రీనివాసరావు,బాలాజీ,అరుణకు మారి,భాస్కర్‌రావుతోపాటు ఉపాధ్యాయ బృందం, స్కూల్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావు

మోటకొండూర్ మే 14 (ప్రభాతవార్త



మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసు కోవాలని అకాల వర్షాలు పడుతున్నందున నేపథ్యంలో ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు కొనుగోలు చేస్తూ లారీల ద్వారా రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.

## సివిల్ సప్లై గోదాంలో విజిలెన్స్ తనిఖీలు

.ఆలేరు మే 14 (ప్రభాతవార్త

మండల కేంద్రం లోని పౌరసరఫరాల సంస్థ గోదాంలో బుధవారం రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. డీఎస్పీ యాదయ్య, డిప్యూటీ తహసీ ల్దారు నర్సింహారావు నేతృత్వంలో గోదాములో తనిఖీలు జరిగాయి. గోదాంలో పెద్ద మొత్తంలో బియ్యం నిల్వలు గోల్ మాల్ అయినట్లు గుర్తించినట్లు తెలిసింది. 15 బస్తాల సన్న, 87 బస్తాల దొడ్డు, 180 బస్తాల సీజ్ బియ్యం నిల్వలు తక్కువగా ఉన్నట్లు విజిలెన్స్ అధికా రులు గుర్తించారు. అక్రమాలకు బాధ్యుడైన ఉద్యోగి సస్పెన్షన్కు పౌరసరఫరాలశాఖ కమిషనర్ ను సిఫారసు చేసినట్లు ఒక అధికారి ద్వారా తెలిసింది.

## అవసరాల మేరకు రసాయనాలను ఉపయోగించాలి

తుర్కపల్లి, మే 14 (ప్రభాతవార్త



అవసరాల మేరకే రసాయనాలను ఉపయోగించాలని ఏవో శ్రీ ఉమా అన్నారు . బుధవారం తుర్కపల్లి మండలం కొండాపురం, గోపాల్ పురం గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు రైతులకు అవగాహన కల్పించడానికి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరాల మేరకే రసాయనాలను వినియోగించాలని, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, తక్కువ యూరియా వాడాలని, సాగు ఖర్చును తగ్గించాలని, రసీదులను భద్రపరచాలని, కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలని, పంట మార్పిడి పాటించాలని, సుస్థిర ఆదాయాన్ని పొందాలని, చెట్లను పెంచాలని పర్యావరణాన్ని పరిరక్షి ంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ చైతన్య, డాక్టర్ రమ్యశ్రీ, విక్రమ్, స్వప్న, అరుణకుమారి, సౌమ్య, ఏఈవోలు పృథ్వీరాజ్, రాకేష్, దివ్య, జెస్సి, తిరుమల రావు, కావ్య, రైతులు పాల్గొన్నారు

## కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించాలి

తుర్కపల్లి, మే 14 (ప్రభాతవార్త




కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించాలని రైతు రాపోలు నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతుల సమస్యలపై దృష్టి సారించి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డు ఇవ్వాలని, తమకు ఎలాంటి నిర్దిష్ట ఆధారం లేదని ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు

## స్నేహితుని కుటుంబానికి ఎస్ఎస్సి బ్యాచ్ సహాయం



రాజాపేట, మే 14 (ప్రభాతవార్త

రాజాపేట మండలం నమిల గ్రామంలో ఇటీవల మరణించిన కోకట్ల నరసింహులు కుటుంబానికి బుధవారం తోటి స్నేహితులైన ఎస్ఎస్సి 2005 2006 బ్యాచ్ తరపున 32 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మృతుడు కోకట్ల నరసింహులు స్నేహితులు నక్కిర్త కనకరాజు, నర్సింలు, శ్రీను భాస్కర్, మధు, డీలర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తులకు బిక్షా కార్యక్రమం.

రాజాపేట, మే 14 (ప్రభాతవా ర్త



రాజాపేట మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఉమావత్ మనోహర్ నీతో దంపతులు వారి కుటుంబ సభ్యులు బుధవారం హనుమాన్ మాలాధారణ భక్తులకు అన్న ప్రసాద వితరణ బిక్షా కార్యక్రమాన్ని చేపట్టారు. రాజాపేటలోని వారి స్వగృహంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మొదటగా మనోహర్ నీతా దంపతులు కుటుంబ సభ్యులు బంధువులు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ మాల ధారణ స్వాములు గొట్టిపాముల సాయికుమార్, సట్టు నాని లు పూజా కార్యక్రమాన్ని నిర్వహించగా, ప్రజలు మాలాధారణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ స్వామి వారి నైవేద్యాన్ని సాంప్రదాయ బద్ధంగా తీసుకొచ్చి ప్రత్యేక భజనలు, పాటలతో నైవేద్యం ప్రసాదం సమర్పించారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలాధారణ భక్తులు సుమారు మూడు గంటల పాటు భక్తి గీతాలను ఆలపించారు. భజన కార్యక్రమం సందర్భంగా గ్రామమంతా ఆంజనేయ స్వామి వారి నామస్మరణలతో మార్మోగింది. మనోహర్ నీతు దంపతులు హనుమాన్ మాల ధారణ భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో 300 కి పైగా హనుమాన్ మాల ధారణ, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దంపతులను శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ పక్షాన ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## స్వప్నకు నివాళులు అర్పించిన ఎంపీ చామ



రాజాపేట మే 14 (ప్రభాతవా ర్త

రాజాపేట మండలం బసంతాపురం గ్రామానికి చెందిన కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షులు మెండు భాస్కర్ రెడ్డి భార్య స్వప్న మృతి చెందగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం సంతాప ప్రకటించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బసంతాపురం లోని స్వగృహంలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మెండు భాస్కర్ రెడ్డి ని ఓదార్పిన ఎంపీ మనోధైర్యాన్ని అందించారు. కొద్దిసేపు కుటుంబ సభ్యులతో ఎంపీ చామల గడిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండలం రేణికుంట మాజీ సర్పంచ్ బోళ్ల కొండల్ రెడ్డి తదితరులున్నారు.

## యాదగిరి గుట్ట వార్త



## హనుమాన్ శోభాయాత్ర



రాజాపేట, మే 14 (ప్రభాతవార్త

రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో వి. హెచ్. పి. అధ్వర్యములో మంగళవారం రాత్రి హనుమాన్ మలధారణ భక్తులు శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా జండాలు చేత పట్టుకొని మాలాధారణ భక్తులు గ్రామంలో ప్రధాన వీధుల గుండా హనుమాన్ నామస్మరణ భక్తి పాటలతో శోభాయాత్ర నిర్వహించగా రేణిగుంట గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో గ్రామమంతా శ్రీ స్వామివారి నామస్మరణతో మార్మోగింది ఆధ్యాత్మిక శోభాను నెలకొంది. గ్రామ పెద్దలతో పాటు మహిళలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయ స్వామి వారి నమస్మరణ చేశారు. గ్రామ ప్రజల క్షేమం గ్రామ అభివృద్ధి కాంక్షి స్తూ ఈ కార్యక్రమం కొనసాగింది.

## విద్యాభివృద్ధి, నైపుణ్యం వెలికి కోసం శిక్షణ శిబిరాలు

రాజాపేట, మే 14 (ప్రభాతవార్త

విద్యార్థులలో నైపుణ్యం వెలికి తీసేందుకు, విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం 15 రోజులపాటు వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తూ నేటి నుండి ప్రారంభిస్తున్నారు. అందుకు ఏర్పాట్లు నిర్వహణకు సంబంధించి ప్రత్యేక నిధులను కూడా విడుదల చేశారు. రాజాపేట మండలంలో మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ చందా రమేష్ వివరించారు. విద్యార్థుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేందుకు ఒక మంచి అవకాశం కల్పించింది. ఈనెల 15 నుండి 31 వరకు ఈ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ శిబిరంలో ఉదయం 700 నుండి 1100 గంటల వరకు వివిధ అంశాలపై ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తారు. ప్రతిరోజు ఉదయం 0700 నుండి 930 వరకు చెస్,క్యారం,యోగా ,డ్రాయింగ్ ,ఫజిల్, రింగ్ బాల్, వాలీబాల్ ,సైబర్ సెక్యూరిటీ పై అవగాహన,పర్స నాలిటీ డెవలప్మెంట్,తదితర అంశాల పై శిక్షణ ఇస్తారు. 9:30 నుండి 9:45 వరకు అల్పాహారం.945నుండి 1100 వరకు తెలుగు,హిందీ ,ఇంగ్లీషు ,గణితం ,సైన్స్ సోషల్ సబ్జెక్టులపై బేసిక్స్ బోధిస్తారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులందరూ ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎంఈఓ కోరారు. ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజాపేట, రఘునాథపురం, చల్లూరు ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని అందరు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రవేశం కొరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొన వచ్చునని ఆయన చెప్పారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే ఈ శిబిరాలకు అన్ని ఏర్పాట్లు జరిగినట్లు ఆయన చెప్పారు.

## పోచమ్మ కుటుంబానికి వెంకటేష్ సాయం

రాజాపేట, మే 14 (ప్రభాతవార్త



దూది వెంకటాపురం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల పోచమ్మ అనారోగ్యంతో మరణించగా బుధవారం మృతురాలి కుటుంబానికి ఇరుగదిండ్ల వెంకటేష్ (ఏసు) 5000 రూపా యలు, 50 కిలోల బియ్యాన్ని అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఇరుగదిండ్ల వెంకటేష్ ను పలువురు అభినందించారు.

# ఘనంగా చక్రస్నానం



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జిల్లా కేంద్రంలోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నేడు చక్రస్నానంతో మరియు మహా పూర్ణాహుతి,శ్రీ పుష్పయాగంతో ముగిశాయి.బుధవారం తెల్లవారుజాము నుండి స్వామివారికి మేలుకొలుపు ఆరాధన బాలభాగం మూల మంత్ర హోమాలు ద్వార తోరణ ధ్వజ కుంభ ఆరాధనలు యజ్ఞాచార్యులు నల్లాన్ చక్రవర్తుల హరిచరణ్ ఆచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి నవకలశ తిరుమంజన స్నపనం నిర్వహించి చక్ర పెరుమాళ్ళతో ఆలయంలోని ఈశాన్య భాగంలో ఉన్న కోనేరులో చక్రస్నానం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు వందలాదిగా పాల్గొని తరించారు తదనంతరం తీర్థప్రసాదాలు అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. రాత్రి ద్వాదశ ఆరాధనలు, శ్రీ పుష్ప యాగం ధ్వజఅవరోహణం, ఏకాంత సేవలు నిర్వహించి 12 రకాల ప్రసాదాలు నివేదన చేసి భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు సంకర్షణ ఆచార్యులు శ్రీ హరి ఆచార్యులు ఫణికుమార్ ఆచార్యులు ఆండాళ్ గోష్ఠి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాల అనంతరం పండితులకు చందన తాంబూలాదులతో సన్మానించారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషిచేసిన కార్యకర్తలకే పదవులు

## ఎమ్మెల్యే మురళీనాయక్

తుంగతుర్తి. మే 14. ప్రభాతవార్త,



పార్టీ గెలుపు కోసం కృషి చేసిన నిఖార్సైన కార్యకర్తలకే పదవులు వస్తాయని టీపీసీసీ పరిశీలకుడు, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకే పదవులు అందించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, మండల శాఖ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ శాఖల అధ్యక్షులు పదవుల కోసం అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని, కాంగ్రెస్ పార్టీలో 2017 సంవత్సరం కన్నా ముందున్న వారు, ఎన్నికల్లో గెలుపు కోసం పోరాడిన వారు అర్హులవుతారని తెలిపారు.,కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి ఎమ్మెల్యే మందుల సామిల్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. త్యాగాల చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నిజాయితీగా పనిచేసే వారికి తగిన అవకాశాలు కల్పించడం నాయకత్వం బాధ్యత అని, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, పార్టీ అబ్జర్వర్ శత్రురావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలి

తుంగతుర్తి. మే 14.ప్రభాతవార్త,



మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా ,కార్మిక వ్యతిరేక విధానాలపై మే 20 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలంటూ ఐ.ఎఫ్.టీ.యు,ఏఐటీయూసీ ,సిఐటియు ,బి ఎఫ్ టి యు కార్మిక సంఘాల సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐటియుసి నియోజకవర్గ కన్వీనర్ కోటా రామస్వామి, బి ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు రఫీ సిఐటియు నాయకులు పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పోరేట్, పెట్టుబడుదారులకు ఊడిగం చేసే విధానాలను అనుసరిస్తున్నారని అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చి కార్మిక హక్కులను హరించి వేస్తున్నారని అన్నారు. అనేక పోరాటాల మూలంగా కార్మిక చట్టాలు ఏర్పడితే ఒక కలం పోటుతో పార్లమెంట్ లో కార్మిక చట్టాలన్నిటిని నిర్వీర్యం చేసే విధానాన్ని అనుసరించటం దుర్మార్గం అన్నారు. ఈ నాలుగు లేబర్ కోడులు కార్మిక వర్గానికి ఉరితాళ్ళు గా మారాయని తక్షణమే వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ హాయంలో కార్మికుల కనీస వేతనాలు పెరగకపోగా,నిత్య వసర సరుకుల ధరల పెరుగుదలతో మోడీ ప్రభుత్వం వాటిని నియంత్రించకపోవడంతో వారి జీవన ప్రమాణాలు దిగజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలను 26వేల రూపాయలకు పెంచాలని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకుంటే నేడు ఇన్ఫోసిస్ నారాయణ, సుబ్రహ్మణ్యంల మాటలు వింటూ రోజుకు 13 గంటలు పనిచేయాలని హుకుం జారీ చేయడం కార్మిక వర్గంపై బారం మోపడమేనని, వారి శ్రమను దోచడమేనని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు శక్తులకు అమ్మేయడం అంటే రిజర్వేషన్ల తో పాటు ఉద్యోగ భద్రత, ఉపాధి కూడా క్రమంగా కోల్పోవడమేనని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై, ప్రజలపై ఉందన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు నాగేల్లి రామ నర్సయ్య, తడకమళ్ళ సంజీవ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి. మే 14. ప్రభాతవార్త,

పోషకాహార కిట్లను క్షయ వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పోషకాహార కిట్లను పంపిణీ చేసి మాట్లాడుతూ అన్నారం, తుంగతుర్తి, వెంపటి, సంగెం, గొట్టిపర్తి, వెలుగుపల్లి గ్రామాల్లో మొత్తం 22 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను అందజేసి వాటి ఉపయోగాలను తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు ప్రతిరోజు చికిత్సలతో పాటు అదనపు పోషకాహార కిట్టును సద్వినియోగం చేసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ప్రతి పోషకాహార కిట్టులో 3కిలోల గోధుమపిండి,1.5 కిలోల కందిపప్పు,250 మిల్లీ లీటర్ల నూనె,ఒక కేజీ పల్లీలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రవికుమార్ అన్నారం సెక్రెటరీ దుండి రమేష్ హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, యాదగిరి,చారి ఏఎన్ఎంలు రజిత, నాగలక్ష్మి ్మ ఆశా కార్యకర్తలు పద్మ, రమ,మేరమ్మ,లీలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త



## ఐకెపి కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

తిరుమలగిరి మే 14 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ పర్యటించారు ముందుగా తిరుమలగిరిలోని ఎఎస్ఆర్ రైస్ మిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లర్లను కొనుగోలు సెంటర్ నుంచి వచ్చిన లారీలను వెంటనే దిగుమతి చేసుకోవాలని హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. అనంతరం తొండలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోలు కేంద్రంలోని రిజిస్టర్ లను తనిఖీ చేసి నాణ్యత కలిగిన ధాన్యమును కొనుగోలు చేసి గ్రేడింగ్ ను ముందే రైతులకు తెలియజేయాలని నిర్వాహకులకు తెలిపినారు.ఇసుక సకాలంలో అందుతుంద అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం చేసే మేస్త్రిని ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇంటి నిర్మాణం ఫలితంగా పూర్తిచేయాలని తెలిపినారు. తొండ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యార్థుల యూనిఫాంల కుట్టు కేంద్రాన్ని సందర్శించారు. యూనిఫాములను పరిశీలించి నాణ్యతంగా కుట్టాలని మహిళలను కోరారు. తొండ గ్రామపంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సివిల్ సప్లై మేనేజర్ ప్రసాద్ తాసిల్దార్ బి. హరి ప్రసాద్ ఎంపీడీవో లాజర్ మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు ఏపిఎం మధుసూదన్ మున్సిపల్ కమిషనర్ యాదగిరి ఆర్ ఐ లు వి బి కే లు ధాన్యం కొనుగోలు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

మద్దిరాల /మే 14: ప్రభాతవార్త :




ంంద్ర ప్రభుత్వ ప్రజాకార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈనెల 20న జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే సార్వత్రిక సమ్మె లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక యూనియన్( ఐ ఎఫ్ టి యు) జిల్లా ఉపాధ్యక్షులు నాగేల్లి రామ నర్సయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ లను ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాగేల్లి రాంనర్సయ్య పాల్గొని మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం యాజమాన్యాలకు, పెట్టుబడుదారుల అనుకూలంగా సవరణ చేస్తూ కార్మిక వర్గాన్ని విస్మరిస్తుందని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టంను కూడా కోడ్ లలో చేర్చడంతో ఆ రంగ సంక్షేమ పథకాలు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. కార్మికుల కనీస వేతనాలు రోజురోజుకు దిగజారిపోతున్నాయని దీనితో కార్మికుల జీవన ప్రమాణాలు తరిగిపోతున్నాయని, కనీస వేతనాలను 26వేల రూపాయలకు పెంచాలని కోరారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పితే ఉరుకునేది లేదని, రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ను కాపాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక యూనియన్ (ఐఎఫ్ టి యు)మండల అధ్యక్ష, కార్యదర్శులు మరికంటి ఉపేందర్, బరపటి శ్రీను, మండల ఉపాధ్యక్షులు మాతాంగి ఉప్పలయ్య, ఆటో యూనియన్ నాయకులు వెంకన్న,యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## ఎస్పీ శరత్ చంద్ర పవర్ నుండి బెస్ట్ పోలీస్ అవార్డు అందుకున్న హనుమాన్ నాయక్

*నిడమనూరు ప్రభాతవార్త మే14*

నిడమనూరు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ బి హనుమ నాయక్ కు మిర్యాలగూడ డివిజన్ తరపున వీపి ఓ గా ఎన్నికైనందుకు నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ బెస్ట్ పోలీసుగా అవార్డు ఇవ్వడం జరిగింది. నాయక్ ను అభినందించి 3000/ వేలు రూపాయలు నగదు రివార్డును అందజేశారు. తను నీ బెస్ట్ వీ పి ఓ గా గుర్తించినందుకు నల్లగొండ జిల్లా ఎస్పీకి, మిర్యాలగూడ డి.ఎస్.పి కి హాలియా సీఐ జనార్ధన్ గౌడ్ కు నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్ కు పోలీస్ స్టేషన్ స్టాఫ్ కు విపిఓ



వెంకటాపురం గ్రామ ప్రజలందరికీ బెస్ట్ పోలీస్ గా వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.




# సుందరీమణుల మనస్సును దోచే రీతిలో ప్రత్యేక ఏర్పాట్లు

**పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు**

**అందాల భామలకు ఆతిధ్యం ఇవ్వనున్న పర్యాటక ప్రాంతాలు**

**పోచంపల్లి, యాదగిరిగుట్ట**

**చేనేత కార్మికుల నైపుణ్యతలు ఉట్టిపడేలా ప్రత్యేక ఏర్పాట్లు**

**అందాల భామల ఆశీర్వాచనం గుట్టలో కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

*భువనగిరి- ప్రభాతవార్త*







భూదాన్ పోచంపల్లి ఇక్కత్ చేనేత చీరెల ఖ్యాతిని మరోసారి ప్రపంచానికి చాటే అవకాశం దక్కింది. నేడు భూదాన్ పోచంపల్లిని సందర్శించనున్న ప్రపంచ సుందరీ మనుల పోటీ దారుల బృందం(ఆఫికన్ దేశానికి చెందిన) 25 మంది సభ్యుల బృందం చేరుకోనున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు కొనసాగనున్న ప్రపంచ సుందరీమణుల పర్యటనకు అధికార యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేపట్టింది.

### సుందరీమణుల రాక కోసం ప్రత్యేక ఏర్పాట్లు


ప్రపంచ సుందరీమణుల రాకకోసం అధికార యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. హైద్రాబాద్లో తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ప్రపంచ సుందరీమణుల పోటీల్లో భాగంగా తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు, పర్యాటక ప్రాంతాలను ప్రపంచానికి చాటిచెప్పే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వారు పర్యటించే ప్రాంతాల్లో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జిల్లా పరిధిలోని భూదాన్పోచంపల్లికి రానున్న సుందరీమణులకు ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాట్లు పూర్తి చేశారు. సుందరీమణనుల పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు, రాష్ట్ర గ్యాలరీ సంచాలకులు డా॥లక్ష్మీ, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడ్డిలతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. అందాల భామలకు అపూర్వ స్వాగతం పలికేందుకు కోలాట బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు సంస్కృతి, సంప్రదాయంగా నుదిట తిలకం దిద్ది, ఆశీర్వదించే కార్యక్రమాలను ఏర్పాట్లు చేశారు. మ్యూజియంలో చేనేత ప్రాముఖ్యతను కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శింపజేసేందుకు విలువైన సమాచారంతో పాటు ఏర్పాట్లు చేసిన చిత్ర పటాలను ప్రదర్శించనున్నారు. చేనేత వస్త్రాలను ధరిస్తే ఉట్టిపడే తెలుగు దనం, సంస్కృతి, సాంప్రదాయాల చీరెలతో కట్టిన ప్రతిమలల్లో కన్పిస్తుందని, వివిధ రంగుల చీరెలతో ఏర్పాటు చేసిన ప్రతిమలను మ్యూజియంలో ఏర్పాటు చేశారు. టూరిజం పార్కులోని హాంపీ థియేటర్లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రాల నిర్వాణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. టూరిజం పార్కు మొత్తం విద్యుత్ దీపాల కాంతుల్లో విరాజిల్లుతుంది. మ్యూజియం అంతా పచ్చదనంతో సంస్కృతి ఉట్టిపడే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అందాల భామలను స్వాగతించే విధానాన్ని జిల్లా పోలీసు అధికారులు ట్రాయల్ రన్ నిర్వహించారు. అలాగే యాదగిరిగుట్టలో పర్యటించనున్న అందాల భామలకు అపూర్వ స్వాగతం పలికేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీ యాదగిరి లక్ష్మీనర్సింహాస్వామి పుణ్య క్షేత్రంలో అందాల భామలకు అపూర్వ స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బంది కలుగకుండా జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో వ్యవహారిస్తూ సుందరీమణుల యాదాద్రి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు పూర్తి స్థాయిలో నిమగ్నమయ్యారు. కాగా సుందరీమణుల పర్యటన ఏర్పాట్లను యాదాద్రి జోన్ డిసిపి అక్షాష్ యాదవ్, జెడ్పీ సిఇఓ శోభారాణి, టూరిజం అధికారి ఉపేందర్రెడ్డి, చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేఖర్రెడ్డి, ఎసిపి పటోళ్ల మధుసూదన్రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ ఎడి యు.వెంకటేశ్వర్లు, స్థానిక అధికారులు తదితరులున్నారు.

## భువనగిరిలో తలుక్కుమన్న అందాల భామలు

*భువనగిరి రూరల్ మే 14 ప్రభాతవార్త :*



మిస్ వరల్డ్ 2025 ప్రపంచ సుందరీమణులు తెలంగాణ రాష్ట్ర పర్యటన లో భాగంగా బుధవారం వరంగల్ పర్యటనకు వెళ్తూ మార్గ మధ్యలో భువనగిరి బై పాస్ లో వివేర హోటల్ వి కన్వెన్షన్ కు విచ్చేయడంతో వారికి తెలంగాణ రాష్ట్ర హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు సద్దివెంకట్ రెడ్డి,



వివేర హోటల్ ఎండీ రాఘవేంద్ర రెడ్డి,పోలీసు ఉన్నతాధికారులు ,జిల్లా రెవెన్యూ అధికారులు గణస్వాగతం పలికారు. మొదటి బ్యాచ్ కు సంబంధించి 29 మంది అందాల భామలు హాజరై ప్రత్యేక భోజనాలు స్వీకరించి అనంతరం వరంగల్ జిల్లాలోని రామప్ప దేవాలయ సందర్శనకు వెళుతున్నట్లు తెలిపారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి అదనపు

### కలెక్టర్ రాంబాబు

*మద్దిరాల /మే 14 :ప్రభాత వార్త:*

ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాంటాలు త్వరితగతన వేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు బుధవారం మండల పరిధిలోని పోలుమల్ల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 17 తేమ శాతం వచ్చిన వరి ధాన్యమును వెంటనే కాంటా లు వేయాలని ఐకెపి నిర్వాహకులకు సూచించారు రైతులకు మోలిక వసతులు కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అమీన్ సింగ్ మహిళా సంఘం సభ్యులు రైతులు తదితరులు ఉన్నారు

## చౌటుప్పల్ మున్సిపాలిటీలో మౌళిక సదుపాయాల కల్పన కోసం బిజెపి వినతి

*చౌటుప్పల్, మే 14 ప్రభాతవార్త*



గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్ మున్సిపాలిటీలో కనీస వసతులు కరువయ్యాయని, వెంటనే మౌళిక సదుయాల కల్పన కోసం ప్రభుత్వం పాటుపడాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అర్హులైన వారికి అందించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షురాలు కడారి కల్పన, సీనియర్ నాయకులు దూడల భిక్షం, కంచర్ల గోవర్ధన్రెడ్డి, చినుకని మల్లేశం, కట్ట కృష్ణ, ముత్యాల భూపాల్రెడ్డి, వెంకటేశం, వనం ధనుంజయ్య, కడారి ఐలయ్య, అమృతం దశరథ, ఊడుగు శ్రీశైలం, కంచర్ల వెంకట్రెడ్డి, వరగంటి భాను ప్రకాష్, రమాకాంత్, హరిక్రిష్ణ, వెంకటేశం, మధుసూదన్ తదితరులున్నారు.

## వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

*చౌటుప్పల్, మే 14 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండల పరిధిలోని ఆరో తరగతి నుంచి 9వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు నేటి నుంచి 15 రోజుల పాటు నిర్వహించడం రుగుతుందని మండల విద్యాధికారి గురువారావు ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా శిబిరంలో యోగా, స్పోకెన్ ఇంగ్లీష్, లైఫ్ స్కిల్స్, ఇండోర్ గేమ్స్(క్యారమ్స్, చెస్) డ్రాయింగ్, లింటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఉంటుందని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరాల్లో ప్రవేశం కోసం చౌటుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠశాల, ఫోన్ నెం. 9642119996, కొయ్యలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల ఫోన్ నెం. 9949695447, తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఫోన్ నెం.9618190269, ప్రైమరీ స్కూల్ మల్కాపురం ఫోన్ నెం. 9032115199లకు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన కోరారు.

# నిబంధనలు పాటించని 12 ఆస్పత్రులకు నోటీసులు

## కొనసాగుతున్న తనిఖీలు రెండు స్కానింగ్ సెంటర్లు సీజ్

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

సూర్యాపేట జిల్లా కేంద్రంలో అనుమతులు లేని ఆసుపత్రులు, నకిలీ వైద్యులు వ్యవహారం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గత కొద్ది రోజులుగా ఈ వ్యవహారం నడుస్తోంది. రెండు స్కానింగ్ సెంటర్లను సీజ్ చేశారు. ముగ్గురుపై కేసులు నమోదు చేశారు. ఈ కేసులకు సంబంధించిన విషయంలో సూర్యాపేట పోలీసులు లంచం డిమాండ్ చేశారని ఒక వ్యక్తి ఏసీబీ ని ఆశ్రయించగా సూర్యాపేట డిఎస్పీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. డి.ఎస్.పి పార్థసారథి, టౌన్ సిఐ వీర రాఘవులు ను విచారించి కేసు నమోదు చేశారు. అనుమతి లేని ఆసుపత్రులు, నకిలీ డాక్టర్ల వ్యవహారం ముదురుతుండటంతో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం జిల్లా వైద్య శాఖ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. రిజిస్ట్రేషన్ లేకుండా నడుపుతున్న ఆసుపత్రులు నకిలీ వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు ల్యాబ్స్ స్కానింగ్ సెంటర్లను పర్యవేక్షి ంచేందుకు జిల్లా వైద్య శాఖ అధికారి పర్యవేక్షణలో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కింద క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం సమర్థవంతంగా అమలు చేసేందుకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. కోదాడ డివిజన్లో ఒక బృందం సూర్యాపేట డివిజన్లో రెండు బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇప్పటివరకు చేసిన తనిఖీలలో నిబంధనలు పాటించని 12 ఆసుపత్రులకు నోటీసులు జారీ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం విలేకరులకు తెలిపారు. ఏడు ఆసుపత్రులకు షో కాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని రెండు స్కానింగ్ సెంటర్లను సీజ్ చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం అమలు చేసేందుకు జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీకి అనుసంధానంగా ఇద్దరు వైద్యులతో కూడిన ఒక ప్రత్యేక శరణం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నోటీసులు ఇచ్చిన ఆసుపత్రుల వివరాలను డాక్టర్ కోటాచలం తెలిపారు. సూర్యాపేట డివిజన్లో శ్రీ సూర్య హాస్పిటల్, చిన్నారి పిల్లల ఆసుపత్రి, శ్రీ భవాని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, అను ఆసుపత్రి, రోహిణి ఆసుపత్రి, రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, సాయిరాం ఆస్పత్రి, సాయి గణేష్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, శ్రీ సాయి మారుతి ఆసుపత్రి, శ్రీ రుద్ర ఆసుపత్రి, యూనిక్ రెయిన్బో పిల్లల ఆసుపత్రి లకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. కోదాడ లో లక్షీ ్మ నవీన్ ఆసుపత్రి, శ్రీ సురక్ష ఆసుపత్రి, హుజూర్నగర్ లో చందన ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రి లకు నోటీసులు ఇచ్చామన్నారు. సూర్యాపేటలో ఆపిల్ స్కానింగ్ సెంటర్, శరత్ కార్డియాక్ సెంటర్ లను సీజ్ చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా తనిఖీలు కొనసాగుతున్న నేపథ్యంలో అనుమతులేని మరిన్ని ఆసుపత్రులు, నకిలీ డాక్టర్ల వ్యవహారం బయటకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫారం ప్రారంభం

*నిడమనూరు ప్రభాతవార్త మే14*



నిడమనూరు మండలం సోమవారి గూడెం గ్రామంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫారం ను నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ని ప్రజలు కరెంటు కొరత తీర్చడానికి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫారంను ప్రారంభించమన్నారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి వెంకట్ బాబు, ఎడవల్లి వల్లభ రెడ్డి, కొండ శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివ మారయ్య, నర్సింగ్ విజయకుమార్ గౌడ్, చరక శ్రీను, పురుషోత్తం రెడ్డి, జైపాల్ రెడ్డి, బసవప్ప, అంజయ్య, రాజు, రమేష్, శరత్, రామలింగయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుస్తుల పంపిని

*మాడుగులపల్లి, మే 14ప్రభాతవార్త*

నిశ్చల స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో, మండలం లోని కల్వల పాలెం గ్రామంలో వృద్ధులకు, సంస్థ నిర్వాహకులు చిట్యాల బాబు రావు వారి తల్లి దండ్రుల జ్ఞాపకర్థం ఇరవై మందికి దుస్తుల పంపిని చేసినట్లు, భవిష్యత్తు లో నిశ్చల సేవా సంస్థ పేరు మీద మరిన్ని సేవా కార్యక్రమాలను, మండల వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్నట్లు తెలిపారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*గుండాల, మే 14 ప్రభాతవార్త :*



గుండాల మండలం తుర్కల షాపురం గ్రామంలో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన నీరటి. సీమన్ అనారోగ్యంతో మృతి చెందగా గ్రామస్తుల సహకారంతో మృతుని కుటుంబానికి 13 వేల రూపాయలను , గుండాల మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర మహేందర్ రెడ్డి 5000 రూపాయలు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త చేతుల మీదుగా ఆర్థిక సహాయంగా వేరువేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల బిక్షమయ్య, మాజీ ఎంపిటిసి కొర్న. నరేష్ బోనశి కొండయ్య, పొనగాని సమ్మన్న , వంగూరి అనిల్, పురుగుల మచ్చ గిరి, కునగళ్ళ నర్స య్య, కూనగల్ల ఎల్లయ్య , సందీప్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి

*పెద్దవూర, మే 14 ప్రభాతవార్త :*



మండల కేంద్రం వాస్తవ్యులు అయినటువంటి కర్నాటి వెంకటరెడ్డి (ముని) శిరీషా రెడ్డి, కర్నాటి వెంగళరెడ్డిభార్గవిల ఆహ్వానం మేరకు ధర్వేశిపురం వేద ఎ.సి ఫంక్షన్ హాల్ నందు జరిగిన నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్స వ వేడుకల్లో పాల్గొని అవంతిక రెడ్డి, అరణ్య రెడ్డి లను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న ఆశీర్వదించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,మిట్టపల్లి శ్రీనివాస్,పున్ రెడ్డి రవీందర్ రెడ్డి, కర్నాటి మల్లారెడ్డి,పున్ రెడ్డి వెంకటరెడ్డి రెడ్డి, కర్నాటి వినోద్ రెడ్డి,చామల మధుసూదన్ రెడ్డి, బుసిరెడ్డి మట్టా రెడ్డి, బుసిరెడ్డి మధుసూదన్ రెడ్డి,గజ్జల శివారెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,పోలోజు రమేష్ చారి,వంగాల భాస్కర్ రెడ్డి,ఇస్రం లింగస్వామి,అబ్దుల్ కరీం, పెద్దవూర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై అవగాహన

*సూర్యాపేట టౌన్, మే 14, ప్రభాతవార్త*



:సూర్యాపేట పట్టణం శ్రీ శ్రీ నగర్ నందు పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు నిర్వహించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఆర్ అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి హాజరై సామాజిక అంశాలపై గ్రామ ప్రజలకు బుధవారం అవగాహన కల్పించారు. ప్రజలకు చట్టాల అమలు, జైలు శిక్షలు, వ్యక్తుల సత్ప్రవర్తన అంశాల గురించి వివరించారు. జిల్లాలో జిల్లా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న ప్రజా భరోసా కార్యక్రమాల సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించడానికి వచ్చామని, ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని, క్షణికావేశంతో స్వార్థంతో అత్యాశతో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని నేరాలకు పాల్పడవద్దని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గ్రామంలో నిఘా ఉంచాం అన్నారు. ఎస్సై సైదులు ఉన్నారు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనాన్ని వినియోగంలోకి తేవాలి

*తుంగతుర్తి. మే 14. ప్రభాతవార్త,*



నియోజకవర్గ కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ దయానందంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు పెళ్లిలు, శుభకార్యాలు, సభలు , సమావేశాలు పెట్టుకోవడానికి ఉపయో గకరంగా ఉంటుందని కెసిఆర్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గానికి ఒక కోటి రూపాయలతో నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని వినియోగంలోకి తేవాలని అన్నారు.ప్రస్తుత తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు గెలిచిన నెల రోజులకే ఆయన పేరుతో శిలాఫలకం పెట్టుకొని ఆ భవనాన్ని ప్రారంభించి గాలికి వదిలేసారని ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి భవనానికి విద్యుత్ సౌకర్యం, నీటి సదుపాయం, ప్రహరి గోడ నిర్మించి వెంటనే వినియోగంలోకి తేవాలనికోరారు. లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేష్ బొజ్జ సాయికిరణ్ బొంకూరి మధు తడకమళ్ళ మల్లికార్జున్, బోయిని కొమరయ్య, పోతరాజు మహేష్, ఏపూరి మహేష్, కొండగడుపుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఆత్మకూరు(ఎం) మే 14 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కదిరే గౌరమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. స్థానిక మండల టిఆర్ఎస్ నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేస్తూ కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ,5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, కోరె బిక్షపతి, కోరె వెంకన్న, నాతి రాజు గౌడ్, బూడిది స్వామి, ఎలిమినేటి ఎలంధర్, బూడిది స్వామి గౌడ్, మాద సత్తయ్య, మజ్జిగ రాంబాబు, గట్టు శంకర్, కొండపల్లి అబ్బ సాయిలు, సోలిపురం శ్రీనివాస్ రెడ్డి, కోల లక్ష ్మయ్య, గట్టు నరసింహ, కదిరె దశరత, ఇంజమూరి నరసింహ, కదిరె నవీన్, గట్టు విశాల్, లోడి ప్రదీప్, గంగారపు రాజు, గట్టు పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*గుండాల, మే 14 ప్రభాతవార్త*

: గుండాల మండలం తుర్కల షాపురం గ్రామంలో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన నీరటి. సీమన్ అనారోగ్యంతో మృతి చెందగా గ్రామస్తుల సహకారంతో మృతుని కుటుంబానికి 13 వేల రూపాయలను , గుండాల మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర మహేందర్ రెడ్డి 5000 రూపాయలు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త చేతుల మీదుగా ఆర్థిక సహాయంగా వేరువేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల బిక్షమయ్య, మాజీ ఎంపిటిసి కొర్న. నరేష్ బోనశి కొండయ్య, పొనగాని సమ్మన్న , వంగూరి అనిల్, పురుగుల మచ్చ గిరి, కునగళ్ళ నర్స య్య, కూనగల్ల ఎల్లయ్య , సందీప్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో 64 మంది కానిస్టేబుల్స్ బదిలీ ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)




జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల లో పని చేస్తూ 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న 64 మంది కానిస్టేబుల్ లకు కౌన్సిలింగ్ నిర్వహించి కోరిన చోటుకు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పి నరసింహా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో పోలీస్ యూనిఫాం కు సమాజంలో ప్రత్యేకమైన స్థానం ఉన్నది, ప్రజల దృష్టి పోలీసులపై ఉంటుంది, ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేయాలి అన్నారు. సమాజ రక్షణ, పౌరుల రక్షణ మన ప్రధాన విధి , గురుతరమైన బాధ్యతగా అన్నారు. సూర్యాపేట జిల్లా పోలీస్ సిబ్బంది కష్టపడి పని చేస్తారు అని పేరు ఉన్నందున ఆ పేరును, పోలీసు శాఖ గౌరవాన్ని, యూనిఫాం గౌరవాన్ని కాపాడుతూ పని చేయాలి, కష్టపడి పని చేయాలని అన్నారు. తోటి సిబ్బందికి పనిలో సలహాలు ఇస్తూ ఆదర్శంగా ఉండాలని తెలిపినారు. స్టేషన్ పరిధిలో జరిగే సాంఘిక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయాలని సూచించారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి చేయాలి అన్నారు. అదనపు ఎస్పి మాట్లాడుతూ ఎస్పి కోరుకున్న పోలీస్ స్టేషన్ కు పోస్టింగ్ ఇచ్చారు, అధికారుల అంచనాలకు అనుగుణంగా పని చేయాలని అన్నారు. పోలీసు సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ సిబ్బందికి అందరికీ అనుకూలంగా బదిలీ చేశారు అని ఎస్పి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, ఏ ఆర్ డి ఎస్ పి నరసింహా చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్, ఆర్ఎస్ఐ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా కలెక్టరేట్లో 40 కోట్ల రూపాయలతో అదనపు బ్లాక్ నిర్మాణం

**అదనపు గదుల నిర్మాణంతో ఉద్యోగులకు అన్ని వస్తువులు**

**82000 చదరపు అడుగులలో నిర్మించనున్న నూతన**

**అదనపు బ్లాక్ పనులకు భూమి పూజ**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠినల్గొండ**

ప్రతినిధి ప్రభాతవార్త మే 14

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనాలను నిర్మించిన విషయం తెలిసిందే. నల్గొండ జిల్లాలో మాత్రం గతంలో నిర్మించిన పాత భవనంలోనే జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు, పలు జిల్లా అధికారుల కార్యాలయాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరం కేవలం 250 సీట్ల సామర్థంతో ఉన్నందున తరచూ నిర్వహించే పెద్ద పెద్ద సమావేశాలు, సమీక్ష సమావేశాలకు ఈ హాలు సరిపోకపోవడం ,డి ఎం హెచ్ ఓ,డీ ఈ ఓ వంటి మరికొన్ని కార్యాలయాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం బయట ఉండడం వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రస్తుతం కొనసాగుతున్న నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణ లోనే 40 కోట్ల రూపాయలతో అదనపు బ్లాకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గత నెల 28 న ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలు అదనపు బ్లాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు .అయితే బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నూతనంగా నిర్మించనున్న అదనపు బ్లాక్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఏప్రిల్ 28 న రాష్ట్ర రోడ్లు, భవనాలు, నీపారుదల శాఖ మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు కలెక్టరేట్లో నిర్మించనున్న అదనపు బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, 40 కోట్ల రూపాయలతో



82,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో జి, ప్లస్ టు విధానంలో ఈ అదనపు బ్లాక్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ బ్లాకులో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఎలివేషన్, అత్యాధునిక డిజైన్లతో భవనాన్ని నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 250 సీట్ల సామర్థం కలిగిన సమావేశ మందిరం సమీక్ష సమావేశాలకు, ఇతర పెద్ద పెద్ద సమావేశాలకు సరిపోవటం లేదని తాను ఆర్అర్బీ శాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే అదనపు బ్లాక్ ను మంజూరు చేయడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన అదనపు బ్లాకు భవన నిర్మాణాన్ని ఎనిమిది నుండి పది నెలల వ్యవధి లో పూర్తి చేయనున్నామని ఆమె వెల్లడించారు. ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, రోడ్లు ,భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, సూపరింటిండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి ,డిప్యూటీ ఇంజనీర్లు ఫణిజా, గణేష్, ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వై. అశోక్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు శాస్త్రయుక్తంగా పూజలను నిర్వహించి అదనపు బ్లాక్ నిర్మాణ పనులను ప్రారంభించారు.

# దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




రాజీవ్ యువ వికాసం పథకం కింద నమోదైన దరఖాస్తులను ఈ నెల 15లోగా పూర్తిస్థాయిలో పరిశీలించి సంబంధిత బ్యాంకులకు త్వరగా పంపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం పథకంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద నమోదైన అన్ని దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలన ఈనెల 15లోగా బ్యాంకులకు పంపాలని ఆదేశించారు . సెక్టార్లవారీగా కమిటీలను ఏర్పాటు చేసుకొని పరిశీలన త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద నమోదు కాబడిన దరఖాస్తుల సంఖ్య 60,107 దరఖాస్తులుగాను 56,606 పరిశీలన చేయనైనదని, ఇప్పటివరకు 52,069 దరఖాస్తుల వివరాలను సంబంధిత బ్యాంకులకు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇడి ఎస్ సి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్ ,డి జి డి వో శంకర్, డిడబ్ల్యుఓ జగదీశ్ రెడ్డి ,ఎల్ డి ఎం బాపూజీ, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఆర్టికల్చర్ల అధికారి నాగయ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కానిస్టేబుల్‌కు రివార్డు అందించిన ఎస్పీ

నార్కట్‌పల్లి ప్రబాతవార్త మే 14




బైక్ దొంగలను పట్టుకున్న విలేజ్ పోలిస్ ఆఫీసర్‌ను జిల్లా ఎస్పీ రివార్డు అందించి అభినందించారు. నార్కట్‌పల్లి కానిస్టేబుల్ ఆఫీసర్ అక్కెనపల్లి విలేజ్ పోలిస్ ఆఫీసర్ (విపిఓ) బండి గిరి బాబు బైక్ దొంగలను (21 బైక్స్) పట్టుకున్నందుకు గాను ఉత్తమ ప్రతిభ కనబరినందుకు రివార్డును స్వయంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. రివార్డు అందుకున్నందుకు తోటి పోలీసు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు,డబల్ బెడ్ రూం ఇండ్లు,ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ**

నార్కట్‌పల్లి ప్రబాతవార్త మే 14

రోజువారి తనిఖీలలో భాగంగా నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం నార్కెట్ పల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పలు ప్రభుత్వ సంస్థలను,ప్రభుత్వ సిబ్బంది పనితీరును పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ మండలంలోని బ్రాహ్మణ వెల్లేంలలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కేంద్రానికి వచ్చిన వరి ధాన్యాన్ని, రికార్డుల నిర్వహణను,ట్రక్ షీట్లను తనిఖీ చేశారు. మూడు, నాలుగు రోజుల్లో ఈ కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు మొత్తాన్ని పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఇందుకుగాను ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ను ఆదేశించారు .అలాగే బ్రాహ్మణ వెల్లెముల ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి ధాన్యాన్ని నల్గొండలోని రైస్ మిల్ కు అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పక్కనే ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆమె తనిఖీ చేసి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యుత్ ,తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్ సౌకర్యాలన్నింటి పరిశీలించారు. పెండింగ్ పనులన్నింటిని 15 రోజుల్లో పూర్తి చేసి శాసనసభ్యుల ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆనంతరం నార్కెట్ పల్లి మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు .అక్కడ డాక్టర్ల,సిబ్బంది, పనితీరును, హాజరు రిజిస్టర్లను, మందులు స్టాక్ రిజిస్టర్ అన్నిటినీ పరిశీలించిన అనంతరం ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు .కాగా ఇక్కడ సిబ్బందికి టాయిలెట్స్ లేవని టాయిలెట్స్ కావాలని, అదేవిధంగా రోగులకు బెంచీలు కావాలని విజ్ఞప్తి చేయగా జిల్లా కలెక్టర్ నిధులనుండి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. ఆమె వెంట మిర్యాలగూడ





సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు, సంబంధిత సంస్థల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గాలి దుమారానికి ఆస్తి నష్టం





*చిట్యాల, మే 14, ప్రభాతవార్త*

చిట్యాల మండలంలోని ఎపూర్ గ్రామంలో మంగళవారం కురిసిన వర్షానికి గాలి దుమారానికి పరిశ్రమలో నష్టం సంభవించింది. గ్రామ శివారులోని ఆదిత్య పల్ప్ ఎన్ పాక్స్ పరిశ్రమలోని గోడలు కూలిపోవడంతో పాటు షెడ్డు పైకప్పులు రేకులు గాలి దుమారానికి లేచిపోయాయి. దీంతో పరిశ్రమకు లక్షల రూపాయల్లో ఆస్తి నష్టం సంభవించిందని ఆ పరిశ్రమ యజమాని వెంకట్రావు బుధవారం పేర్కొన్నారు.

# మత్తు పదార్థాలతో జీవితం నాశనం : ప్రజా భరోసాలో సిఐ

*గరిడేపల్లి ,మే 14 ,ప్రభాతవార్త :*

మత్తు పదార్థాలకు బానిసై యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హుజూర్నగర్ సీఐ చరమందరాజు పేర్కొన్నారు. బుధవారం గరిడేపల్లి మండలం రాయను గూడెం గ్రామంలో పోలీస్ భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో కళ్ళు సేవించినా చిన్న చూపు చూసే వాళ్ళని, నేడు ఆధునిక సమాజంలో ఆకాశమంత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి వచ్చిన ఈ సమయంలో యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను తద్వారా కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఇంటిలో యుక్త వయసుకు వచ్చిన పిల్లలు ఏం చేస్తున్నారో




తల్లిదండ్రులు గమనించవలసిన అవసరం ఉందన్నారు. మైనర్ల నుంచి వృద్ధుల వరకు సెల్ఫోన్ ప్రభావంతో అధిక భాగం అనుసరించటం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ఫోన్ ఉపయోగిస్తున్న ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అపరిచితులు ఫోన్ చేస్తే వ్యక్తిగత వివరాలను ఇవ్వకూడదని, వీటిపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. బెట్టింగ్ యాప్ల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, బెట్టింగ్ యాప్ లతో ఇప్పటివరకు ఎవరు లబ్ది పొందిన దాఖలాలు లేవన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. మైనర్ లకు వాహనాలు ఇస్తే వారితోపాటు వాహనాల యజమానుల పై కూడా కేసు నమోదు చేస్తామని, మైనర్ డ్రైవింగ్ చేసిన వారికి 25 వేలు వాహన యజమానివేకి 25 వేలు రూపాయల ఫైన్ విధించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ చలికంటి నరేష్, పీఎస్ఐ వీ సురేష్ రెడ్డి, సిబ్బంది, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# అందగత్తెల రాకతో మెరిసిన రామప్ప

**-అపూర్వ ఘన స్వాగతం పలికిన జిల్లా యంత్రాంగం.**

**- గిరిజన సాంప్రదాయ కొమ్ము కోయ నృత్య ప్రదర్శనలతో కళాకారుల స్వాగతం..**

*ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,*

వరల్డ్ హెరిటేజ్ దేవాలయంగా యునెస్కో వారిచే గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని బుధవారం 35 దేశాలకు చెందిన ప్రతినిధులతో కూడిన ప్రపంచ సుందరీమణుల టీమ్ సందర్శించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ శబరీష్, జిల్లా అధికారులు, టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరీమణుల బృందానికి గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య కళాకారుల ప్రదర్శన ద్వారా ఆత్మీయ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్ర ముగ్దులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి, ఆలయ చరిత్ర తెలుసుకొని ఫిదా అయ్యారు. తెలుగుదనం ఉట్టిపడేలా పట్టుచీర,పట్టు పరికిణిలు కట్టుకొని ,నుదుట తిలకం దిద్దుకొని అచ్చం తెలంగాణ అమ్మాయిల లాగా రామప్ప ఆలయంను ప్రపంచ సుందరిమణులు సందర్శించారు. ప్రపంచ



సుందరిమణుల పర్యటన సజావుగా జరిగేలా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ప్రత్యేకంగా పర్యవేక్షి ంచారు. అనంతరం రామప్ప ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద తెలంగాణ సాహిత్య అకాడమీ, భాషా సాంస్కృతిక శాఖ వారి రాణి రుద్రమదేవి వేషధారణలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ శ్రీమతి అలేఖ్య పుంజరి ఆధ్వర్యంలో కాకతీయ రాజుల పరిపాలన చారిత్రాత్మక అంశాలను నృత్య రూపం, రంజిత్ పేరణి నృత్య కళా బృందం వారిచే పేరణి నృత్యం, 65 మంది పేరణి కళాకారులతో సత్యం శివం సుందరం శివతాండవం, లైట్, సౌండ్ షో ప్రదర్శించారుఅనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ సాంస్కృతిక చారిత్రక కట్టడాలకు నిలయం ములుగు ప్రాంతమని, ఇక్కడికి ప్రపంచ సుందరిమణుల పోటీల కోసం 35 దేశాల నుంచి విచ్చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రకృతితో కలిసిపోయి శతాబ్దాల పాటు జీవించిన గిరిజనుల జీవన విధానం, ఆత్మగౌరవం స్వాతంత్రం కోసం రాజులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సమ్మక్క సారలమ్మ ధీరత్వం నిదర్శనం ములుగు జిల్లా అని అన్నారు. ములుగు ప్రాంతం సృజనాత్మకతకు, దైవత్వానికి కేంద్రంగా ఉంటుందని, యునెస్కో గుర్తించిన వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప ఆలయం 13వ శతాబ్దంలో కాకతీయ రాజులు నిర్మించారని, ఈ ప్రాంత ఔన్నత్యం గొప్పతనానికి ప్రత్యేకగా ఈ నిర్మాణం నిలుస్తుందని అన్నారు. ప్రపంచ సుందరిమణుల పోటీల్లో పాల్గొనే మహిళలందరికీ ములుగు ప్రాంత ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క ప్రపంచ సుందరిమణుల వేదిక మీదికి ఆహ్వానించి గౌరవ సూచీకంగా ఘనంగా సత్కరించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో రచించి ముద్రించబడిన కాకతీయుల కళా వైభవం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,, జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర జిల్లా ఎస్పీ శబరిష ఇతర ప్రజా ప్రతినిధులు,

## యాదయ్య మరణం ఉద్యమానికి తీరని లోటు

*గట్టుప్పల్,14మే,(ప్రభాతవార్త:*



గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన వనం యాదయ్య అనారోగ్యంతో సోమవారం కన్నుమూశారు. ఆయన మృతిపై సిపిఐ(ఎంఎల్)ఎన్డిఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ఈ సంఘటన ఉధ్యమానికి తీరని లోటుగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన సంతాపసభలో రాష్ట్ర కార్యదర్శి మేక రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి కోమటి అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. వనం యాదయ్య విద్యార్థి దశనుండే విప్లవ ఉధ్యమాలవైపు ఆకర్షితులయ్యారని, విద్యార్థి, యువజన, నాయకుడుగా, అనంతరం ఏఐకెఎంఎస్ నాయకుడిగా ఎదిగారని, ఇటీవల మునుగోడు నియోజకవర్గ కీలక నాయకుడుగా గుర్తింపు పొందారన్నారు. వారి కుటుంబమంతా ఉధ్యమానకి సేవలు అందించాలని, యాదయ్య లక్ష్య సాధనకు తమ ప్రయాణం కొనసాగుతుందని సభలో పలువురు నాయకులు అన్నారు. ఈ సభలో సిపిఐ(ఎంఎల్)ఎన్డిఆర్ హైద్రాబాద్ జంటనగరాల కార్యదర్శి విజయ్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య, పివోడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి, ఐకెఎంఎస్నాయకులు జన్నె మల్లేష్, బాలం యాదయ్య, వల్లూరి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు యాదయ్య మృతదేహానికి పూలమాలలతో నివాళులర్పించారు.

## బూరుగడ్డ లో గరుకు రాయి స్తంభం ప్రతిష్ఠ

*హుజూర్నగర్ రూరల్ ,మే 14 ,ప్రభాత వార్త:*



మండలం బూరుగడ్డ లోని శ్రీ ఆది వరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి వారి దేవాలయం లోని గోషాల లో గరుకు రాయి స్తంభం ప్రతిష్ఠ చేశారు. బుధవారం వేకువ జామున గర్భ గుడిలోని స్వామివారికి ప్రాతఃకాల పూజ, నిత్యఅర్చనల అనంతరం విశ్వక్షేరాధన, పుణ్యావచనం ,రక్షాబంధనం కార్యక్రమం నిర్వహించారు .లక్ష్మీనృసింహ స్వామి వారికి సహస్రనా మాలతో అభిషేకం ,అర్చన ,మండపా రాధన, అనంతరం గోమాతకు పూజ చేసి ఆలయచైర్మన్ యరగాని గురవ య్యగౌడ్ గరుకు రాయి స్తంభాన్ని ప్రతిష్టించారు. తదుపరి హోమం, పూర్ణాహుతి జరిపారు. భక్తులకు స్వామివారి దర్శనం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, మేరీగ కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఈవో ఎంపీ లక్ష్మణరావు ,జెట్టిబోయిన వెంకట సురేష్ ,యశోద,కొండలు ,కుమారి ,భూలక్ష్మి ,అంజయ్య ,నాగలక్ష్మి ,అంజిబాబు,సాయి,యల్లమ్మ ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు సాంప్రదాయాన్ని అవమాన పరుస్తున్న ప్రపంచ సుందరీ మణులు: భారత జాతీయ మహిళా సమాఖ్య నిరసన

*హనుమకొండ బ్యూరో : మే 14.ప్రభాత వార్త..*

తెలుగు సాంప్రదాయాన్ని అవమానపరుస్తూ ప్రపంచ సుందరీమణులు పర్యటించడాన్ని ఖండిస్తున్నామని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, మండ సదాలక్షి ్మ, అనిత, కళ, అన్నారు. బుధవారం వెయ్యి స్తంభాల దేవాలయం ఎదురు అందాల పోటీల ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. పోలీసులు వారిని అరెస్టు చేసి హన్మకొండ పోలీస్ స్టేషన్ కి తరలించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి మాట్లాడుతూ దేశంలో, ఇటు తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ కు ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. వరంగల్ అంటేనే సంస్కృతిసాంప్రదాయాలకు పెట్టింది పేరు అని, ఇలాంటి సాంప్రదాయాన్ని సంస్కృతి సాంప్రదాయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో కలుపుతున్నారని ఆరోపించారు. ఈరోజు సాంప్రదాయాన్ని మరిచి సగం దుస్తులు ధరించి మిస్ వరల్డ్ గా నిలిచిన ప్రపంచ సుందరీమణులు వరంగల్ గడ్డపై తిరిగే అర్హత వారికి లేదన్నారు. తెలుగు ప్రజలకు సాంప్రదాయం నేర్పే నగరం ఓరుగల్లు నగరం అని, ఇలాంటి ఓరుగల్లు నగరం పై ప్రపంచ సుందరీ మణులు వారి అందాలు తో వారి వేసుకున్న పొట్టి,పొట్టి దుస్తువులతో తెలంగాణ, తెలుగు సాంప్రదాయాన్ని అవమాన పరుస్తున్నారని తెలిపారు. ఈ ప్రపంచ సుందరీమణుల పోటీలకు సహకరించే నాయకులు, వారికి సపోర్ట్ చేసి మూడంచల భద్రత కల్పించడం సిగ్గుచేటున్నారు. మహిళలు వారు ధరించే వస్తువులు ధరించవద్దని కోరారు.